RNI NO : TELTEL/2023/89146

Telugu Daily

# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగుదినపత్రిక సంపుటి :3 సంచిక:204 గురువారం 27 ఆగస్టు 2026 పేజీలు :8 వెల రూ.5

Published from : Karimnagar Circulated to : Adilabad, Warangal, Hyderabad, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

PRESS

77309 83966 98491 98098



# మృత్యుఘోష

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
## ఆరుగురు ప్రయాణికులు దుర్మరణం

- ఆగివున్న ఐరన్ లారీని ఢీకొట్టిన బస్సు
- 20 మందికి తీవ్ర గాయాలు
- మృతులంతా ఏపీకి చెందినవారే
- ఘటనపై సీఎం, మంత్రి ఉత్తమ్ దిగ్భ్రాంతి

2

తెల్లవారుజామున గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులను మృత్యువు వెంటాడింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో రహదారిపై ఆగివున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. మృ తుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 42 మం ది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

- టిబెట్‌లో భూకంపం, విరిగిపడిన మంచుచరియలతో ఉప్పొంగిన భోటేకోశీ నది





- గల్లంతైన వారిలో 105 మంది భారతీయులు స్త్ర బిహార్, యూపీలకు అలర్ట్
- నేపాల్ ప్రధానికి ప్రధాని మోదీ ఫోన్ స్త్ర తక్షణ సహాయక చర్యలకు హామీ

4

నేపాల్‌లో బుధవారం ఉదయం అకస్మాత్తుగా ముంచుకొచ్చిన వరదలు అనేక మందిని పొట్టనపెట్టుకున్నాయి. 105 మంది భారతీయులు కూడా ఈ విపత్తులో గల్లంతయ్యారు. ఓ అంచనా ప్రకారం 1500 మంది గల్లంతయ్యారని అంటున్నారు. చైనాతో సరిహద్దుకు సమీపంలోని రసువా జిల్లాలోని భోటే కోశీ నదిలో ఒక్కసారిగా వరద పొటెత్తడంతో తీరంలోని అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి.

# టీ కాంగ్రెస్‌లో ఉత్కంఠ

- కొండా సురేఖపై వేటు తప్పదా?



- భట్టితో కొండా మురళి, రాజగోపాల్ రెడ్డి వరుస భేటీలు
- క్రమశిక్షణ కమిటీ నివేదికతో పెరిగిన ఉత్కంఠ
- సురేఖపై చర్యలకు రంగం సిద్ధమైందన్న చర్చ
- రాజగోపాల్ రెడ్డి భేటీపై కాంగ్రెస్‌లో ఆసక్తి
- కాంగ్రెస్‌లోనే కొనసాగుతామని స్పష్టం చేసిన కొండా మురళి

**హైదరాబాద్, ఆగస్టు 26:**

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ ఉత్కంఠ రేపుతోంది. ఆమెపై పార్టీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకోబోతోందన్న సస్పె న్స్ కొనసాగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కొండా సురేఖ భర్త కొండా మురళి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విడివిడిగా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజాభ వన్‌లో భట్టితో జరిగిన ఈ సమావేశాల్లో పార్టీలో చోటుచేసుకున్న తాజా పరిణామా లపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

**క్రమశిక్షణ కమిటీ నివేదిక**

మంత్రి కొండా సురేఖ పార్టీ నియమావళిని ఉల్లంఘించడం ఇది మూడోసారి అని, చి న్నారెడ్డి కూడా పార్టీ గీత దాటి మాట్లాడార ని కాంగ్రెస్ రాష్ట్ర క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ పీసీసీ అధ్యక్షుడికి నివేదిక సమర్పిం చినట్లు సమాచారం. పార్టీకి నష్టం కలిగిం చేలా వ్యవహరించే నేతలను ఇక ఉపేక్షిస్తే క్రమశిక్షణ దెబ్బతింటుందని కమిటీ అభిప్రా యపడినట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదం ఇప్ప టికే తీవ్రరూపం దాల్చింది. అనంతరం సురేఖ వ్యవహారంపై పార్టీలోని

మిగతా 2వ పేజీలో..

# పార్టీ మారేది లేదు

- కొండా కుటుంబంపై ప్రచారాలను ఖండించిన మురళి
- కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- సోనియా, రాహుల్‌పై తమకు గౌరవం ఉందని వెల్లడి
- సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని వ్యాఖ్య
- భట్టి విక్రమార్కతో భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదని వివరణ

2



# ఏఐసీసీకి సస్పెన్షన్ పంచాయితీ



- ఖర్గేతో భట్టి విక్రమార్క ప్రత్యేక భేటీ
- 40 నిమిషాల పాటు తాజా పరిణామాలపై చర్చ
- కొండా సురేఖ, చిన్నారెడ్డి నివేదికపై ఆరా
- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనపై అధిష్ఠానం దృష్టి
- త్వరలో కీలక నిర్ణయం వెలువడే అవకాశం


2

# మేము ప్యూర్ కాంగ్రెస్

- భట్టితో భేటీ నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కోసమే
- తనపై విమర్శలు చేసేవారు ఆత్మపరిశీలన చేసుకోవాలన్న రాజగోపాల్‌రెడ్డి
- పార్టీ బలోపేతం కోసమే మాట్లాడుతున్నానని స్పష్టీకరణ
- నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగొద్దని వ్యాఖ్య
- కొండా సురేఖ, చిన్నారెడ్డి విషయంలో అధిష్ఠానం నిర్ణయమే తుది

3





# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- నిజామాబాద్‌కు చెందిన నవీన్ ఉన్నట్లు సమాచారం

అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు కుటుంబసభ్యులకు ఈ సమాచారం అందింది.

2

## మీ సేవా కేంద్రాలే డిజిటల్
# మార్కెటింగ్ హబ్‌లు

- రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మార్కెటింగ్ సేవల విస్తరణ
- మెటాతో కలిసి వీఎల్‌ఈలకు ప్రత్యేక శిక్షణ
- కొత్త పోర్టల్, టోల్‌ఫ్రీ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

3






## తెలంగాణ సమ్మిట్‌కు
# వార్ రూమ్

- ప్రజాభవన్‌లో తక్షణమే ఏర్పాటుకు భట్టి ఆదేశం
- డిసెంబర్ సమ్మిట్‌కు దేశ, విదేశాల్లో విస్తృత రోడ్‌షోలు
- అతిథులకు ఆహ్వానాలు పంపే ప్రక్రియ వేగవంతం చేయాలి
- గత అవగాహన ఒప్పందాల పురోగతిపై ప్రత్యేక సమీక్ష
- రోజూ గంటపాటు పనుల పురోగతిని సమీక్షించనున్న సీఎస్

2

## పెట్టుబడులను ఆకర్షించేలా
# ఇన్వెస్ట్ తెలంగాణ

- నిపుణులతో కమిటీల ఏర్పాటు
- బొగ్గు నుంచి కీలక ఖనిజాల దిశగా సింగరేణి
- వ్యూహాత్మక ప్రణాళికతో సింగరేణి విస్తరణ
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు26:**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం

మిగతా 2వ పేజీలో..

## పెట్టుబడులను ఆకర్షించేలా
# ఇన్వెస్ట్ తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి**

మహాత్మా పూలే ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు.

సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడిదారులను ఆకర్షించాలని చెప్పారు.

ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

**వ్యూహాత్మక ప్రణాళికతో సింగరేణి విస్తరణ**

తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయవంటి ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిని లాభదాయక సంస్థగా నిలబెట్టి భవిష్యత్ తరాలకు అందించడమే తమ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బొగ్గు తవ్వకాలతో పాటుగా కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. క్రిటికల్ మినరల్స్, బొగ్గు గనులకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే అన్ని వేలం ప్రక్రియల్లో పాల్గొనాలని ఆయన అధికారులకు చెప్పారు. బుధవారం ఉదయం మహాత్మా జ్యోతీరావు పూలే ప్రజాభవన్ లో సింగరేణి అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమలరావు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం వల్ల విద్యుత్ అవసరాలు పెరిగిన నేపథ్యంలో సింగరేణి డిమాండ్ కు తగ్గట్టుగా బొగ్గు ఉత్పత్తిని పెంచాలని అధికారులకు సూచించారు. సింగరేణి కేవలం బొగ్గు మైనింగ్ కే కాకుండా అన్ని రకాల మైనింగ్ లోకి ప్రవేశించాలని ఆయన అధికారులకు చెప్పారు. ఇందుకు ప్రజాప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని అన్నారు. రానున్న కాలంలో వెనిడీయం, టైటానియం లాంటి ఖనిజాల బ్లాక్ లు వేలంలోకి వస్తున్న తరుణంలో వాటిని దక్కించుకునేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకువ వెళ్లాలని ఆయన అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన భద్రత విషయంలో సింగరేణి తన పాత్రనే మరింత గా పోషించాలని ఆయన చెప్పారు. ప్రపంచ మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాలు మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించామని డిప్యూటీ సీఎం చెప్పారు.

# పార్టీ మారేది లేదు

**హైదరాబాద్, ఆగస్టు 26:**

కొండా కుటుంబం కాంగ్రెస్‌ను వీడుతుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని సీనియర్ నాయకుడు కొండా మురళి ఖండించారు. తాము కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే తమకు ఎంతో గౌరవం, అభిమానం ఉన్నాయని తెలిపారు. పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

**కూతురి వ్యవహారంతో సంబంధం లేదు**

తన కూతురు సుస్మిత వ్యాఖ్యలు, వాటిపై జరుగుతున్న చర్చపై కొండా మురళి స్పందించారు. సుస్మిత తన ఒక్కగానొక్క బిడ్డ అని, ఆమెకు సంబంధించిన వివాదంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అది పూర్తిగా ఆమె వ్యక్తిగత వ్యవహారమని పేర్కొన్నారు. ఆమె ఆలోచనలు, భవిష్యత్ నిర్ణయాలు తనకెలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఆమె ప్లాన్‌ఎలో ఏం మాట్లాడిందో తెలుసని, ప్లాన్‌బిలో ఏం చేస్తుందో తనకేం తెలుసంటూ వ్యాఖ్యానించారు.

**భట్టి భేటీపై వివరణ**

కాంగ్రెస్ పార్టీ మారే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేసిన మురళి.. ఈ విషయంలో మీడియా తొందరపడాల్సిన అవసరం లేదన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో జరిగిన భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదని చెప్పారు. కేవలం యోగక్షేమాలు తెలుసుకునేందుకే భట్టిని కలిశామని, దానికి ఇతర అర్థాలు ఆపాదించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారాలకు తమ వైఖరితోనే తెరపడుతుందని పేర్కొన్నారు.

# ఏఐసీసీకి సస్పెన్షన్ పంచాయితీ

**బెంగళూరు, ఆగస్టు 26:**


తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వ్యవహారం ఏఐసీసీ కేంద్ర కార్యాలయానికి చేరింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాత్రి బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలిశారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన భేటీలో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం.

**క్రమశిక్షణ కమిటీ నివేదికపై ఆరా**

కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యవహారంలో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదికను ఖర్గే పరిశీలించినట్లు తెలుస్తోంది. నివేదికలో పేర్కొన్న అంశాలు, సంబంధిత నేతల వ్యవహారశైలిపై భట్టి విక్రమార్క నుంచి ఖర్గే వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, క్రమశిక్షణ ఉల్లంఘనపై అధిష్ఠానం అనుసరించాల్సిన వైఖరిపైనా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

**కీలక నిర్ణయంపై ఉత్కంఠ**

ప్రజాభవన్‌లో కొండా మురళి, కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు భట్టిని కలిసిన అనంతరం ఆయన హుటాహుటిన బెంగళూరు వెళ్లి ఖర్గేతో సమావేశం కావడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన నేతలపై కఠిన చర్యలు తీసుకునే అంశాన్ని అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అధిష్ఠానం నుంచి త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.



# మృత్యుఘోష

**సూర్యాపేట, ఆగస్టు 26:**



తెల్లవారుజామున గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులను మృత్యువు వెంటాడింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో రహదారిపై ఆగివున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. మృతులను ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇనుప సామగ్రితో ఉన్న లారీ రహదారిపై ఆగి ఉండగా ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు లారీలోని ఇనుప సామగ్రి బస్సులోకి చొచ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తెల్లవారుజాము కావడంతో పలువురు ప్రయాణికులు నిద్రలో ఉండటం, ప్రమాదాన్ని గుర్తించి తప్పించుకునే అవకాశం లేకపోవడంతో ప్రాణనష్టం ఎక్కువైనట్లు తెలుస్తోంది. ఉదయం 9 గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగం ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం అనంతరం బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**'కళ్ల ముందే నా భార్య చనిపోయింది'**

ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఓ ప్రయాణికుడి ఆవేదన అక్కడున్న వారిని కలచివేసింది. తన వెనుక సీటులో కూర్చున్న భార్య ప్రమాదంలో కళ్ల ముందే ప్రాణాలు కోల్పోయిందంటూ ఆయన కన్నీరుమున్నీరయ్యారు. టీ విరామం అనంతరం బస్సు తిరిగి బయలుదేరిన గంటలోపే ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికుల్లోనూ కొందరు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే ఇనుప సామగ్రి బస్సులోకి దూసుకురావడంతో ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. "డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తులో బస్సు నడపడమే ఈ ఘోరానికి కారణం. నా కళ్ల ముందే నా భార్య ప్రాణాలు కోల్పోయింది" అంటూ బాధిత ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారిలో 14 మందిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పలువురికి తల, ఛాతీ, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఇనుప సామగ్రి బలంగా తాకడంతోనే గాయాల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వైద్యవర్గాలు పేర్కొన్నాయి. అప్పటికే ప్రమాదానికి గురై రహదారిపై నిలిచిపోయిన లారీని ట్రావెల్స్ బస్సు డ్రైవర్ సకాలంలో గుర్తించకపోవడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగిందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**

కోదాడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రయాణికుల భద్రతకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు వ్యవహరించాలని సూచించారు.

# టీ కాంగ్రెస్‌లో ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి**



పలువురు నేతలు బహిరంగంగా స్పందించారు. ఇప్పుడు క్రమశిక్షణ కమిటీ నివేదిక కూడా రావడంతో సురేఖపై చర్యలు తప్పవన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో మరింత బలపడింది.

**భట్టితో భేటీలపై చర్చ**

ఈ పరిణామాల మధ్య కొండా మురళి భట్టి విక్రమార్కను కలవడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. సురేఖపై చర్యల నుంచి ఉపశమనం కోసం భట్టితో చర్చించారా అన్న ఊహాగానాలు వినిపించాయి. అయితే తాను ఒక బిల్లు విషయమై భట్టిని కలిసినట్లు కొండా మురళి వెల్లడించారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఈ వ్యవహారంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని చెప్పారు. మరోవైపు రాజగోపాల్ రెడ్డి కూడా భట్టితో భేటీ కావడం కాంగ్రెస్‌లో చర్చకు దారితీసింది. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలు తీసుకునే పరిస్థితి వస్తే.. పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించిన ఇతర నేతలపైనా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ రావచ్చనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలోనే రాజగోపాల్ రెడ్డి ముందస్తుగా భట్టిని కలిశారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆయన భేటీకి ఇదే కారణమని నిర్ధారించే ఆధారాలు లేవు.

**కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం**

భట్టి విక్రమార్కతో భేటీ అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. తమ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆమెకు ఆమె మనోభావాలు ఉంటాయని, ఆమెను ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు.

గాంధీ కుటుంబంపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, తాము కాంగ్రెస్‌లోనే కొనసాగుతామని కొండా మురళి తెలిపారు. తాను ఒక బిల్లు విషయమై భట్టిని కలిసినట్లు చెప్పారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఈ అంశంపై మాట్లాడబోనని స్పష్టం చేశారు. క్రమశిక్షణ కమిటీ నివేదిక పీసీసీ నాయకత్వానికి చేరిన నేపథ్యంలో ఇప్పుడు అధిష్టానం నిర్ణయంపైనే అందరి దృష్టి ఉంది. కొండా సురేఖపై చర్యలు ఉంటాయా.. ఉంటే ఎలాంటి చర్య తీసుకుంటారు.. ఇతర నేతల వ్యవహారంపై పార్టీ ఎలా స్పందిస్తుందన్నదే ప్రస్తుతం టీ కాంగ్రెస్‌లో ప్రధాన చర్చగా మారింది.

## తెలంగాణ సమ్మిట్‌కు
# వార్ రూమ్

**హైదరాబాద్, ఆగస్టు 26:**

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026, ఇన్వెస్ట్ తెలంగాణ' కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు సిద్ధమైంది. సమ్మిట్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక 'వార్ రూమ' ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై సమ్మిట్ ఏర్పాట్లపై సమీక్షించింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో వార్ రూమ్ పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని భట్టి సూచించారు. వార్ రూమ్ పనితీరును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షించాలని చెప్పారు. సమ్మిట్ కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన వివిధ కమిటీల్లో అవసరమైన నిపుణులు, కీలక అధికారులను భాగస్వాములను చేయాలని సూచించారు.

**ఆహ్వానాల్లో జాప్యం వద్దు**

ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌కు దేశ, విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, వివిధ రంగాల ప్రతినిధులను ఆహ్వానించేందుకు చర్యలు వేగవంతం చేయాలని భట్టి ఆదేశించారు. అతిథులకు ఆహ్వాన పత్రాలు పంపడంలో ఏమాత్రం ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఎవరెవరిని ఆహ్వానించాలి, వారితో సంప్రదింపులు ఏ స్థాయిలో ఉన్నాయి తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**దేశ విదేశాల్లో రోడ్‌షోలు**


డిసెంబర్‌లో జరగనున్న సమ్మిట్‌ను విజయవంతం చేయడం తో పాటు తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృత స్థాయిలో రోడ్‌షోలు నిర్వహించాలని భట్టి సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల విధానాలను పెట్టుబడిదారులకు వివరించేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.

**గత ఒప్పందాల పురోగతి తేల్చండి**

గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా వివిధ సంస్థలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల పరిస్థితిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ఎన్ని ఒప్పందాలు కార్యరూపం దాల్చాయి, ఎన్ని ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయి, ఎక్కడ జాప్యం జరుగుతోంది, పెట్టుబడులు ఎంతవరకు వచ్చాయన్న అంశాలపై సమగ్ర విశ్లేషణ చేయాలని భట్టి ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీకి బాధ్యతలు అప్పగించాలని సూచించారు.

**రోజూ గంటపాటు సమీక్ష**

సమ్మిట్ ఏర్పాట్లలో జాప్యానికి తావులేకుండా ప్రతి కమిటీకి స్పష్టమైన కాలపరిమితి నిర్దేశించాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిరోజూ కనీసం గంటపాటు సమ్మిట్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి కమిటీ తనకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత కాలపట్టిక ప్రకారం పూర్తి చేసేలా వార్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడుల గమ్యస్థానంగా మరింత బలంగా ఆవిష్కరించే లక్ష్యంతో సమ్మిట్ నిర్వహణలో ఎక్కడా లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికార యంత్రాంగానికి భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.



## అమెరికాలో ఘోర
# రోడ్డు ప్రమాదం

- చెట్టును ఢీకొన్న కారు.. ముగ్గురు దుర్మరణం

**నిజామాబాద్, ఆగస్ట్ 26:**



అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు కుటుంబసభ్యులకు ఈ సమాచారం అందింది. ఉన్నత చదువుల కోసం మ□డు నెలల క్రితం అమెరికా వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారని తెలుస్తోంది.. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మ□డు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మ□డు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# మీ సేవా కేంద్రాలే డిజిటల్ మార్కెటింగ్ హబ్‌లు

**హైదరాబాద్, ఆగస్టు 26:**
తెలంగాణలోని ప్రతి మీ సేవా కేంద్రాన్ని డిజిటల్ మార్కెటింగ్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. స్థానిక వ్యాపారులకు డిజిటల్ ప్రచార అవకాశాలను చేరువ చేయడమే లక్ష్యంగా మీ సేవా-మెటా సంయుక్త కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని షెరటాన్ హోటల్‌లో బుధవారం మీ సేవా డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ రెండో దశ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 140 మందికి పైగా మీ సేవా విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్లు (వీఎల్‌ఈలు) హాజరయ్యారు. వీరికి 'డిజిటల్ బిజినెస్ అంబాసిడర్లుగా' ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కొత్త సాంకేతికతను స్వీకరించడంలో తెలంగాణ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సమర్థవంతమైన పౌర సేవలను అందించడంలో రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా మీ సేవా కేంద్రాలు ఉన్నాయని వివరించారు. వీటి ద్వారా స్వీట్ షాపుల నుంచి టెక్స్ టైల్ స్టోర్స్, నైపుణ్య వృత్తిదారులు, ఇతర చిన్న వ్యాపారులకు డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలను చేరువ చేయవచ్చని వెల్లడించారు. వ్యాపారులు తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఈ సేవ ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. మీ సేవా కేంద్రాలు పౌర సేవలకే పరిమితం కాకుండా ప్రజలకు డిజిటల్ అవగాహన కల్పించి, ఆదాయ అవకాశాలను పెంచే వేదికలుగా మారాలని తెలిపారు. కొత్త ఆలోచనలు, సేవలు, వ్యాపార అవకాశాలను తెలంగాణ ఎప్పుడూ స్వాగతిస్తుందని వెల్లడించారు. ప్రజల ఆదాయం, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇవి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొలుత హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ/క్యూర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టారు. సుమారు 120 మంది మీ సేవా వీఎల్‌ఈలకు డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా ప్రకటనలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో 10 మందికిపైగా ఇప్పటికే ప్రత్యక్ష డిజిటల్ ప్రకటనల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక వ్యాపారులకు ఇప్పటివరకు 17కుపైగా ప్రకటనలను రూపొందించి ప్రచురించారు. ఈ కార్యక్రమంతో వీఎల్‌ఈలకు కొత్త ఆదాయ మార్గం అందుబాటులోకి వచ్చింది. స్థానిక వ్యాపారులు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల్లో తక్కువ వ్యయంతో తమ ఉత్పత్తులు, సేవలను ప్రచారం చేసుకునే అవకాశం ఏర్పడింది. తొలి దశలో మంచి ఫలితాలు రావడంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తున్నారు. రెండో దశలో ప్రతి జిల్లా నుంచి నలుగురు నుంచి ఐదుగురు చొప్పున వీఎల్‌ఈలను ఎంపిక చేశారు. డిజిటల్ మార్కెటింగ్‌పై ప్రాథమిక అవగాహన, ఆసక్తి, స్థానిక వ్యాపారులతో సమర్థంగా సంప్రదించే సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేపట్టారు.
శిక్షణ పొందిన వీఎల్‌ఈలు తమ జిల్లాల్లో 'డిజిటల్ బిజినెస్ అంబాసిడర్లుగా' పనిచేస్తారు. స్థానిక వ్యాపార అవసరాలను గుర్తించడం, డిజిటల్ మార్కెటింగ్ ప్రయోజనాలను వివరించడం, ప్రకటనల రూపకల్పనలో సహకరించడం, సరైన లక్ష్య వినియోగదారులను గుర్తించడం వంటి సేవలను అందిస్తారు. వ్యాపార విస్తరణలోనూ నిరంతర సహకారం అందించనున్నారు.

**మెటాతో ఎంఓయూ**
కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ), ఐటీ అండ్ సీ శాఖ, మెటా సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీంతో మీ సేవా డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమంలో రెండు సంస్థల భాగస్వామ్యం అధికారికంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మీ సేవా కమిషనర్, ఈఎస్‌డీ అధికారి టి.రవికిరణ్, ఐఎఫ్ఎస్, మెటా మేనేజింగ్ డైరెక్టర్, కంట్రీ హెడ్ అరుణ్ శ్రీనివాస్, స్ట్రాటజిక్ ప్రోగ్రామ్స్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్ హెడ్ దివ్య ఖేమాని వధేరా, మీడియా, ట్రావెల్ అండ్ సర్వీసెస్ ఎకోసిస్టమ్ వర్టికల్ హెడ్ రిషాద్ చిందమడ తదితరులు పాల్గొన్నారు.

**కొత్త పోర్టల్, హెల్ప్‌లైన్ ప్రారంభం**
స్థానిక వ్యాపారులు మీ సేవా ద్వారా నేరుగా డిజిటల్ మార్కెటింగ్ సహాయం కోరేలా కొత్త సదుపాయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు.
**పోర్టల్: meeseva.telangana.gov.in**
**టోల్‌ఫ్రీ నంబర్లు: 1100 / 1800-425-1110**
ఈ సేవతో వ్యాపారులకు అందుబాటు ధరల్లో డిజిటల్ మార్కెటింగ్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు తమ ప్రాంతంలోని ఉత్పత్తులు, సేవలను సులభంగా గుర్తించగలుగుతారు.




వీఎల్‌ఈలకు అదనపు ఆదాయ మార్గం ఏర్పడుతుంది. రాష్ట్రంలో డిజిటల్ వ్యాపార వ్యవస్థ మరింత బలోపేతం కానుంది.
శిక్షణ పొందిన ప్రతి వీఎల్‌ఈ తొలుత ఒక వ్యాపారంతో పని ప్రారంభించి, ఆ తర్వాత పది, వంద వ్యాపారాలకు సేవలను విస్తరించేలా ముందుకు సాగాలని ప్రభుత్వం సూచించింది. ప్రతి జిల్లాలో శిక్షణ పొందిన డిజిటల్ మార్కెటింగ్ వీఎల్‌ఈలు అందుబాటులో ఉండాలన్నది లక్ష్యమని వెల్లడించింది. ప్రతి స్థానిక వ్యాపారికి తక్కువ వ్యయంతో డిజిటల్ ప్రచార సహాయం అందుబాటులోకి తేవాలని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం అమలులో భాగస్వాములైన ఈఎస్‌డీ-మీ సేవా బృందం, మెటా ప్రతినిధులు, వీఎల్‌ఈల సేవలను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.

# ప్రభుత్వ భూములను, ఆస్తులను తెగనమ్ముతున్న రేవంత్ ప్రభుత్వం

- **ఇప్పటికే రూ.30వేల కోట్ల విలువైన భూముల అమ్మకం**
- **హైదర్‌నగర్‌లో పిల్లల పార్కు స్థలాన్ని కూడా అమ్మకానికి పెట్టారు**
- **సామాన్యుల భూములను 22ఎలో చేర్చి వేధింపులు**
- **విలువైన ప్రభుత్వ భూములు సీఎం బంధుమిత్రులకు ధారాదత్తం**
- **ఇలా భూములు అమ్ముకుంటూ పోతే, రేపు పరిస్థితేంటి?**
- **కూకట్‌పల్లి 22ఎ బాధితులకు అండగా నిలుస్తాం**
- **మాజీ మంత్రి హరీష్‌రావు హామీ**

**హైదరాబాద్, ఆగస్టు 26:**
'అసలు ఏ ఉద్దేశంతో ప్రభుత్వం ఈ 22ఎ ఆంక్షలను తీసుకొచ్చింది? ప్రభుత్వ బాధ్యత ఏమిటి? ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, రవాణా, ఉద్యోగాలు, రైతుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం.. ఆ సమస్యలను గాలికొదిలేసి కేవలం భూముల చుట్టూ ఎందుకు తిరుగుతోంది? ఒక్క మాటలో చెప్పాలంటే.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలే కేంద్రంగా పరిపాలన సాగింది. కానీ, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం భూములే కేంద్రంగా పరిపాలన సాగుతోందని మాజీ మంత్రి హరీష్‌రావు (MLA Hairsh Rao) ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ ఎన్ఆర్ఎస్‌ఏ కమ్యూనిటీ హాల్‌లో 22ఎ నిషేధిత భూముల సమస్యతో ఇబ్బంది పడుతున్న బాధిత కుటుంబాలతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు బుధవారం సమావేశమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 22ఎ బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**టైమ్మేనేజ్‌మెంట్ క్యాలెండర్‌లను ఉపయోగించడం**
బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు హైదరాబాద్‌తో సహా రాష్ట్రమంతా కరెంటు కష్టాలు ఉండేవి. తాగునీరు, ట్రాఫిక్, సాగునీటి సమస్యలతో ప్రజలు అల్లాడిపోయారు. కానీ, కేసీఆర్ అధికారంలోకి రాగానే వాటన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎన్నో ఫ్లైఓవర్లు నిర్మించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచి, యువతకు ఉద్యోగాలు వచ్చేలా అద్భుతమైన ప్రగతిని సాధించారు. ఒకప్పుడు తెలంగాణ అంటే కరువు, రైతుల ఆత్మహత్యలు అనే పరిస్థితి ఉండేది. కానీ కేసీఆర్ పాలనలో.. గంగా నదీ పరివాహక ప్రాంతాల్లో ఉండి దేశంలోనే వరి ఉత్పత్తిలో నంబర్ వన్ స్థానంలో ఉన్న పంజాబ్, హర్యానా రాష్ట్రాలను సైతం తలదన్ని తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారు. కూకట్‌పల్లినే తీసుకుంటే.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇక్కడి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. పెద్ద పెద్ద రిజర్వాయర్లు, పైప్‌లైన్లు, మౌలిక వసతులు నిర్మించాం. నిజాం, బ్రిటిష్ కాలంలో కట్టిన ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులపైనే ఆధారపడే పరిస్థితిని మార్చేసి.. నగర నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు నిర్మించాం. ఒక్క కూకట్‌పల్లిలోనే 20కి పైగా బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేశాం. కేసీఆర్ ఆలోచనలన్నీ పేదల కోసం కల్యాణలక్ష్మి, వృద్ధులకు ఆసరా పెన్షన్లు, ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం, బస్తీ దవాఖానాలు, మిషన్ భగీరథ, 24 గంటల విద్యుత్, రైతాంగానికి సాగునీరు.. ఇలా సాగాయని గుర్తుచేశారు.
ఇవే బీఆర్ఎస్ పదేళ్ల సువర్ణ పాలనకు గుర్తులు. మరి ఈరోజు రేవంత్ రెడ్డి పాలనలో పరిస్థితి ఏమిటి? ప్రజల సమస్యలు పరిష్కరించడం కంటే, ప్రభుత్వ భూములను అమ్ముకోవడానికే ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. హౌసింగ్ బోర్డు భూములు, టీజీఐఐసీ భూములు.. ఇలా ఎక్కడ ప్రభుత్వ స్థలం కనిపిస్తే అక్కడ బోర్డు పాతేసి అమ్మకానికి పెట్టడమే కాంగ్రెస్ విధానంగా మారింది. ప్రభుత్వ భూములు అంటే మన భవిష్యత్ తరాల ఆస్తి, అవి అమ్ముకోవడానికి కాదు. హైదర్ నగర్‌లో కిషన్ రావు , అక్కడి కాలనీవాసులు పోరాడితే పిల్లలు ఆడుకోవడానికి కేసీఆర్ వెయ్యి గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. దుర్మార్గమైన రేవంత్ రెడ్డి సర్కార్ ఆ పార్కు స్థలాన్ని కూడా అమ్మకానికి పెట్టింది. బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వ హయాంలో హౌసింగ్ బోర్డుకు చెందిన ఒక్క గజం భూమిని కూడా అమ్మకానికి పెట్టలేదు. కానీ, రేవంత్ రెడ్డి రాగానే ఈ తక్కువ కాలంలోనే సుమారు రూ.30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను తెగనమ్మేశాడు.
ఇలా అడ్డగోలుగా భూములన్నీ అమ్ముకుంటూ పోతే.. రేపటి భవిష్యత్ తరాలకు ఒక దేవాలయం, మసీదు, చర్చి నిర్మించాలన్నా, ఆసుపత్రి, పాఠశాల, వాటర్ ట్యాంక్ కట్టాలన్నా..



కనీసం చనిపోతే దహన సంస్కారాలకు వైకుంఠధామం నిర్మించడానికి కూడా స్థలం దొరకని పరిస్థితి వస్తుంది. ఒకవైపు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతూనే, మరోవైపు దళితులు, గిరిజనులు, బీసీ వర్గాలకు గతంలో కేటాయించిన అసైన్డ్ భూములపై కన్నేశారు. లక్షలాది మంది పేదలకు భరోసాగా ఉన్న ఆ భూములను లాక్కొని దళారుల ద్వారా కమీషన్లకు కట్టబెడుతున్నారు. కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని కొనుక్కున్న సామాన్యుల భూములను మాత్రం రాత్రికి రాత్రే 22ఎ నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను వేధిస్తున్నారు. కానీ, ప్రభుత్వ ఆస్తులైన అత్యంత విలువైన భూములను మాత్రం సీఎం తన కుటుంబ సభ్యులకు, అనుయాయులకు కారుచౌకగా దారాదత్తం చేస్తున్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. 22ఎ బాధితుల పక్షాన, సామాన్యుల ఆస్తుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచైనా సరే రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# మేము ప్యూర్ కాంగ్రెస్

**హైదరాబాద్, ఆగస్టు 26:**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో తన భేటీ నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కోసమే జరిగిందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ప్రజాభవన్‌లో భట్టిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై విమర్శలు చేస్తున్నవారు ముందుగా తనను ఎందుకు విమర్శిస్తున్నారో, తమ స్థాయి ఏమిటో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. తాను కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తి లేదని, పార్టీ బలోపేతం కోసమే తన గళం వినిపిస్తానని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ కోసం పోరాడా**
తాను కాంగ్రెస్‌లో సీనియర్ నేతల్లో ఒకడినని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. పార్టీ కష్టకాలంలో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడిన వారిలో తానొకడినని చెప్పారు. 2018 ఎన్నికల్లో పెద్దపెద్ద నేతలు ఓటమి పాలైనా మునుగోడు ప్రజలు తనను గెలిపించారని గుర్తుచేశారు. తెలంగాణలో ప్రతిపక్షమే లేకుండా చేయాలని ప్రయత్నించిన కేసీఆర్‌కు వ్యతిరేకంగా సర్వస్వం ధారపోసి పోరాడానన్నారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నానని పేర్కొన్నారు.

**నిజమైన కార్యకర్తలకు అండగా**
తాను తెలంగాణ కోసం ఎంతో పోరాడానని, పార్టీకి వ్యతిరేకంగా ఎప్పుడూ మాట్లాడలేదని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వ్యక్తిగతంగా సీఎం రేవంత్‌రెడ్డిని గానీ, ఇతర నాయకులను గానీ విమర్శించలేదని చెప్పారు. ఎన్నికల సమయంలో పార్టీలోకి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చి, వారు గెలిచిన తర్వాత నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు నష్టం జరుగుతోందని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ, అధిష్ఠానంపై ఉందని చెప్పానన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికీ చెబుతున్నానని తెలిపారు.

**రాహుల్‌ను ప్రధాని చేయడమే లక్ష్యం**
తాను ఏది మాట్లాడినా పార్టీని బలోపేతం చేయడానికేనని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. పార్టీని బలహీనపరిచేలా తాను ఎప్పుడూ మాట్లాడబోనన్నారు. తెలంగాణ కోసం నిజాయితీగా పోరాడిన ఉద్యమకారులు ఎంతో మంది ఉన్నారని, ఇతర పార్టీల నుంచి వచ్చినవారు ఉన్నత పదవుల్లో ఉండవచ్చని పేర్కొన్నారు. అయితే అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను కించపరిచేలా కథనాలు రాయడం సరికాదన్నారు. మాది ప్యూర్ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు.

**అధిష్ఠానం నిర్ణయమే తుది**
కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన రాజగోపాల్‌రెడ్డి.. ఈ వ్యవహారంలో అధిష్ఠానం నిర్ణయమే తుది అని అన్నారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కూడా చెప్పారని, ఈ అంశంలో సీఎం మాటే తన మాట అని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణ కమిటీ కొండా సురేఖ,



చిన్నారెడ్డి వ్యవహారంపై లోతుగా పరిశీలించి పీసీసీకి నివేదిక ఇచ్చిందని తెలిపారు. నివేదిక ఆధారంగా అధిష్ఠానం తీసుకునే నిర్ణయాన్ని ఎవరూ కాదనలేరని పేర్కొన్నారు.



# ఇంటి ఆడబిడ్డగా కవిత

- **ముదిరాజ్ కుటుంబ వివాహ వేడుకలో ఆత్మీయత**
- **బాలప్రసాద్ కోరిక మేరకు ఆడపడుచుగా వ్యవహారం**
- **సంప్రదాయం ప్రకారం వధువు మెడలో మూడు ముళ్లు**
- **గౌరీ పూజలో పాల్గొని వధువును ఆశీర్వదించిన కవిత**
- **ఆత్మీయంగా సాగిన వివాహ వేడుక**

**హైదరాబాద్, ఆగస్టు 26:**
రాజకీయ నాయకులు సాధారణంగా సభలు, సమావేశాలు, ప్రజా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతుంటారు. అయితే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఓ వివాహ వేడుకలో కుటుంబ సభ్యురాలిగా మారి ఆత్మీయత చాటుకున్నారు. పార్టీ నాయకుడు బాషబోయిన బాలప్రసాద్ కోరిక మేరకు ఆయన కుటుంబానికి చెందిన ఇంటి ఆడబిడ్డగా వ్యవహరించి వివాహ వేడుకను దగ్గరుండి నిర్వహించారు. ఈసీఐఎల్ కీసర క్రాస్‌రోడ్డులోని ఆరాధ్య కన్వెన్షన్‌లో ఈ వేడుక జరిగింది.

**సంప్రదాయం ప్రకారం మూడు ముళ్లు**
యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు గ్రామానికి చెందిన బాషబోయిన బాలప్రసాద్ తెలంగాణ రక్షణ సేనలో కీలకంగా పనిచేస్తున్నారు. తెలంగాణ జాగృతిలోనూ ఆయన క్రియాశీలకంగా ఉన్నారు. సీతాఫల్‌మండికి చెందిన శివానితో ఆయన వివాహం బుధవారం ఉదయం జరిగింది. బాలప్రసాద్‌కు అక్కాచెల్లెళ్లు లేకపోవడంతో తన కోరిక మేరకు కవిత ఆడపడుచుగా వివాహ సంప్రదాయాల్లో పాల్గొన్నారు.
ముదిరాజ్ కులాచారం ప్రకారం వరుడు వధువు మెడలో మంగళసూత్రం కట్టడానికి ముందు ఆడపడుచుతో పసుపు కొమ్ము దారంతో మూడు ముళ్లు వేయిస్తారు. ఈ సంప్రదాయాన్ని అనుసరించిన కవిత గౌరీ పూజలో పాల్గొని శివాని మెడలో పసుపు కొమ్ముదారంతో మూడు ముళ్లు వేశారు. అనంతరం ఆమెకు ప్రదానపు ఉంగరం తొడిగి, ఒడిబియ్యం పోసి ఆశీర్వదించారు.

**ఆత్మీయంగా వివాహ వేడుక**
కవిత ఆశీర్వాదాల అనంతరం బాలప్రసాద్ శివాని మెడలో మంగళసూత్రం ధరింపజేశారు. రాజకీయ అనుబంధాలకు అతీతంగా కుటుంబ సభ్యురాలిగా కవిత వివాహ వేడుకలో పాల్గొనడం అక్కడి వారిని ఆకట్టుకుంది. తమ నాయకుడి కోరికను మన్నించి ఇంటి ఆడబిడ్డగా వ్యవహరించిన కవితకు బాలప్రసాద్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కౌశిక్‌రెడ్డిపై ఎథిక్స్ కమిటీ విచారణ

- **29న అసెంబ్లీ కమిటీ హాల్‌లో కీలక భేటీ**
- **కడియం శ్రీహరిపై వ్యాఖ్యలు, ప్రవర్తనపై విచారణ**
- **స్పీకర్ ఆదేశాలతో వ్యవహారం కమిటీకి**
- **తదుపరి చర్యలపై నివేదిక, సిఫారసులు**
- **కమిటీ నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

**హైదరాబాద్, ఆగస్టు 26:**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై వచ్చిన అనైతిక ప్రవర్తన, అనుచిత వ్యాఖ్యల ఫిర్యాదుపై తెలంగాణ శాసనసభ నైతికత కమిటీ ఈనెల 29న విచారణ చేపట్టనుంది. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్‌లో సమావేశం జరగనుంది. గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు, సభలో ఆయన వ్యవహరించిన తీరుపై వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో ఈ విచారణ కొనసాగనుంది.

**స్పీకర్ ఆదేశాలతో కమిటీకి**
బడ్జెట్ సమావేశాల సమయంలో కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు, ప్రవర్తనపై అధికారపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఈ వ్యవహారాన్ని సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు సూచించేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నైతికత కమిటీకి పంపించారు. విచారణను వేగవంతం చేస్తూ శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి కమిటీ సమావేశానికి సంబంధించి అధికారికంగా లేఖ జారీ చేశారు.

**చర్యలపై సిఫారసులు**
29న జరిగే సమావేశానికి కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యులు హాజరై కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై వివరంగా చర్చించనున్నారు. ఘటనకు సంబంధించిన అంశాలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యేపై తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై నివేదిక రూపొందించి, అవసరమైన సిఫారసులు చేయనున్నారు. కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# హిడ్మా గన్‌మెన్ సరెండర్

- **ముచ్చిక మంగితో పాటు మరో ఇద్దరు లొంగుబాటు**
- **హిడ్మాకు అత్యంత నమ్మకమైన రక్షకురాలిగా గుర్తింపు**

**పోలవరం, ఆగస్టు 27:**
మావోయిస్టు పార్టీకి కీలక ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మాకు వ్యక్తిగత గన్‌మెన్‌గా పనిచేసిన ముచ్చిక మంగి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆమెతో పాటు మరో ఇద్దరు దళ సభ్యులు లక్ష్మయ్య, ఎంకా కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. పోలవరం జిల్లా ఓఎస్డీ పంకజ్‌కుమార్ మీనా ఎదుట ముగ్గురూ అధికారికంగా లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు.

**హిడ్మాకు నమ్మకమైన రక్షకురాలు**
ముచ్చిక మంగి మావోయిస్టు దళాల్లో చాలాకాలంగా చురుగ్గా పనిచేస్తూ హిడ్మాకు అత్యంత నమ్మకమైన రక్షకురాలిగా వ్యవహరించినట్లు పోలీసులు వెల్లడించారు. పీఎల్‌జీఏ సభ్యురాలిగా పనిచేసిన ఆమె భద్రతా బలగాలతో జరిగిన ఏడు భారీ ఎన్‌కౌంటర్లలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు తెలిపారు. మారుతున్న పరిస్థితులు, భద్రతా బలగాల ముమ్మర నిఘా నేపథ్యంలో మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

**పునరావాసం కల్పిస్తాం**
ఆయుధాలు వీడి శాంతియుత జీవితం వైపు అడుగులు వేసిన మంగి, లక్ష్మయ్య, ఎంకాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పరిహారం, పునరావాస పథకాలను వర్తింపజేస్తామని పోలీసులు తెలిపారు. హిడ్మాకు అత్యంత సన్నిహితంగా పనిచేసిన మంగి లొంగిపోవడం ఏజెన్సీ ప్రాంతాల్లో మావోయిస్టు దళాలకు గట్టి దెబ్బగా భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. పోలీసుల ముమ్మర గాలింపు చర్యలతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస అవకాశాలతో పలువురు దళ సభ్యులు వరుసగా లొంగిపోతున్నారని అధికారులు తెలిపారు.



# భారత్ ధర్మశాల కాదు!

- **దేశంలో నివసించే హక్కు పౌరులకే: అమిత్ షా**
- **అక్రమ చొరబాట్లపై ఉక్కుపాదం మోపాలని భద్రతా సంస్థలకు దిశానిర్దేశం**
- **అక్రమ చొరబాట్ల నుంచి దేశాన్ని విముక్తి చేయడమే లక్ష్యమని వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:**

"భారత్ ధర్మశాల కాదు.. ఈ దేశంలో నివసించే హక్కు దేశ పౌరులకే ఉంటుంది" అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దాలంటే అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేయాల్సిందేనని అన్నారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నిర్వహించిన జాతీయ భద్రతా వ్యూహ సదస్సు ముగింపు సమావేశంలో అమిత్ షా పాల్గొని దేశ భవిష్యత్ భద్రతా వ్యూహంపై కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లకు స్పందించడంతోనే సరిపెట్టకుండా రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో దేశ భద్రతను ప్రభావితం చేయగల పరిణామాలను ఇప్పటి నుంచే అంచనా వేయాలని భద్రతా, నిఘా సంస్థలకు సూచించారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ నేరాలు తదితర సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అక్రమ వలసలు కేవలం శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, దేశ ఆర్థిక స్థిరత్వం, జనాభా సమతుల్యతపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**సరిహద్దులపై మరింత నిఘా**

దేశ భూ సరిహద్దుల రక్షణను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అమిత్ షా తెలిపారు. గత ఎనిమిది నెలల్లో సరిహద్దులు కలిగిన అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు జరిపిందని చెప్పారు. సరిహద్దు భద్రత కోసం నాలుగు స్తంభాలతో కూడిన వ్యవస్థను రూపొందించినట్లు వెల్లడించారు. సరిహద్దుల వద్ద అక్రమ చొరబాట్లను గుర్తించడం, వాటిని అడ్డుకోవడం, నిఘా వ్యవస్థలను బలోపేతం చేయడం, కేంద్రరాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని పెంచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. "దేశ భద్రత విషయంలో రాజీకి తావులేదు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించేవారిని గుర్తించి అడ్డుకోవాలి. సాధ్యమైనంత తక్కువ సమయంలో భారత్‌ను అక్రమ చొరబాట్ల సమస్య నుంచి విముక్తి చేయడమే లక్ష్యం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

# అమెరికా బెదిరింపులను ఎవరూ లెక్క చేయరు

- **ఇరాన్ స్పీకర్ మహ్మద్ బాగేర్ గాలిబఫ్ హెచ్చరిక**

**టెహ్రాన్, ఆగస్టు 26:**

ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలపై మరిన్ని ఆంక్షలు విధిస్తామనే అమెరికా హెచ్చరికలపై ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా ఇతర దేశాలను శాసించే స్థితిలో లేదని ఆయన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ప్రపంచ దేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా పెద్ద పెద్ద హెచ్చరికలు చేస్తుంటుందని, వాటిని ప్రపంచంలోని ఏ దేశాలూ పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. ఆ విషయం అమెరికాకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు.. తమ వైఖరిని స్పష్టంగా తెలిపాయని గాలిబఫ్ చెప్పారు. ఇటీవల అమెరికా మంత్రి స్కాట్ బెసెంట్ ఇరాన్‌తో ఆర్థిక లావాదేవీలు కొనసాగించే దేశాలు, సంస్థలపై కొత్త ఆంక్షలు విధిస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే చర్యలకు అమెరికా శ్రీకారం చుట్టింది. అయితే అమెరికా ఒత్తిళ్లకు తాము తలొగ్గబోమని గాలిబఫ్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఇరాన్`అమెరికా మధ్య ఆర్థిక, దౌత్యపరమైన ఉద్రిక్తతలు మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# ఢిల్లీని వణికిస్తున్న స్వైన్‌ఫ్లూ

- **ఇప్పటివరకు 2,308 హెచ1ఎన1 కేసులు**
- **మూడు వేలు దాటిన మొత్తం ఇన్‌ఫ్లుయెంజా కేసులు**
- **నాలుగైదు రోజులుగా అమాంతం పెరుగుతున్న బాధితులు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:**

దేశ రాజధాని ఢిల్లీని స్వైన్‌ఫ్లూ వణికిస్తోంది. నగరంలో హెచ1ఎన1 కేసులు వేగంగా పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ ఏడాది ఇప్పటివరకు ఢిల్లీలో 2,308 స్వైన్‌ఫ్లూ కేసులు నమోద య్యాయి. మొత్తంగా వివిధ రకాల ఇన్‌ఫ్లుయెంజా కేసుల సంఖ్య మూడు వేలు దాటింది. ముఖ్యంగా గత నాలుగైదు రోజులుగా హెచ1ఎన1 కేసులు ఒక్కసారిగా పెరుగుతున్నట్లు సమాచారం. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు తదితర లక్షణాలతో ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో పలు ఆస్పత్రుల్లో రోగుల రద్దీ కనిపిస్తోంది. స్వైన్‌ఫ్లూ కేసులు పెరు గుతున్న నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ1ఎన1 బాధితులకు ప్రత్యేకంగా చికిత్స అందించేందుకు ప్రతి ఆస్పత్రిలో ఐసోలేషన్ గదిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేఖాగుప్తా అధికారులను ఆదేశించారు. కేసుల పెరుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మందులు, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అయితే ప్రస్తుతం ఢిల్లీలో వ్యాపిస్తున్న హెచ1ఎన1 వైరస్ కొత్త రకం కాదని భారత వైద్య పరిశోధన మండలి, ఢిల్లీ ఎయిమ్స్ వైద్య నిపుణులు పేర్కొన్నారు. ప్రజలు అనవసరంగా భయాందోళనలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.





# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

- **వందలాది మంది గల్లంతు!**
- **టిబెట్‌లో భూకంపం, విరిగిపడిన మంచుచరియలతో ఉప్పొంగిన భోటేకోశీ నది**
- **గల్లంతైన వారిలో 105 మంది భారతీయులు స్త్ర బిహార్, యూపీలకు అలర్ట్**
- **నేపాల్ ప్రధానికి ప్రధాని మోదీ ఫోన్ స్త్ర తక్షణ సహాయక చర్యలకు హామీ**

**ఖాట్మండు, ఆగస్టు 26:**

నేపాల్‌పై ప్రకృతి విరుచుకుపడింది. టిబెట్ వైపు నుంచి ఒక్కసారిగా పోటెత్తిన వరద భోటే కోశీ నదిని మహోగ్రరూపంలోకి మార్చింది. చైనా సరిహద్దుకు సమీపంలోని రసువా జిల్లాలో బుధవారం ఉదయం సంభవించిన ఆకస్మిక వరదలు గ్రామాలను ముంచెత్తి, ఇళ్లు, రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులను ధ్వంసం చేశాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు సమాచారం. వీరిలో భారతీయులు కూడా ఉన్నట్లు వార్తలు రావడంతో ఆందోళన మరింత పెరిగింది. అయితే గల్లంతైన వారి సంఖ్యపై భిన్నమైన అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో అధికారిక నిర్ధారణ కోసం ఎదురు చూడాల్సి ఉంది. భోటే కోశీ నది ఒక్కసారిగా ఉప్పొంగడంతో నదీ తీర ప్రాంతాలు బురదమయంగా మారాయి. ఉద్ధృతంగా వచ్చిన నీరు తన దారిలో ఉన్న నిర్మాణాలను కొట్టుకుపోయింది. నువాకోట్, ధాడింగ్ సహా పలు ప్రాంతాలపై వరద ప్రభావం పడింది. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు భద్రతా బలగాలు యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగాయి. హెలికాప్టర్లతో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు హెచ్చరించారు.

టిబెట్ నుంచి వచ్చిన జలవిలయం?

నేపాల్‌లో స్థానికంగా భారీ వర్షాలు పడతాయని ముందస్తు అంచనాలు లేకపోయినా టిబెట్ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలు, కొండచరియలు ఈ విపత్తుకు కారణమై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉపగ్రహ చిత్రాల్లో సరిహద్దుకు సమీపంలోని పర్వత ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన ఆనవాళ్లు కనిపించినట్లు సమాచారం. టిబెట్‌లో పుట్టే లేండే నది నేపాల్‌లోకి ప్రవేశించి భోటే కోశీలో కలుస్తుంది. ఎగువ ప్రాంతంలో మంచు, కొండచరియలు నదీ ప్రవాహానికి అడ్డుపడి భారీగా నీరు నిలిచిపోయి, ఆ సహజ అడ్డుకట్ట ఒక్కసారిగా తెగిపోవడంతో నీరు దిగువకు దూసుకొచ్చి ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు.

**భూకంపంతో కొండచరియలు?**

ఇదే సమయంలో టిబెట్‌లో సంభవించిన భూకంపానికి వరదలకు సంబంధం ఉందా అన్న కోణంలోనూ పరిశీలన సాగుతోంది. భూకంపం కారణంగా కొండచరియలు విరిగిపడి నదీ ప్రవాహానికి అడ్డుకట్ట ఏర్పడి, అనంతరం అది తెగిపోవడంతో వరద పోటెత్తి ఉండవచ్చన్న ప్రాథమిక అంచనాలు వెలువడుతున్నాయి. భారీ వర్షాలు, మంచుచరియలు, కొండచరియలు, భూకంపం.. వీటిలో ఏది ప్రధాన కారణమన్నది పూర్తిస్థాయి పరిశీలన తర్వాతే తేలనుంది. హిమాలయ ప్రాంతాల్లో భూతాపం పెరగడం వల్ల హిమనదాలు వేగంగా కరుగుతున్నాయని, ఫలితంగా పర్వతాలపై అస్థిరమైన హిమసరస్సులు ఏర్పడుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొండచరియలు విరిగిపడినా, అధిక వర్షపాతం నమోదైనా ఇటువంటి సరస్సులు ఒక్కసారిగా తెగిపోయి దిగువ ప్రాంతాలపై జలప్రళయాన్ని సృష్టించే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.

**భారీగా ఆస్తి నష్టం**

వరదల కారణంగా ఇళ్లు, రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. అనేక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సహాయక బృందాలు చేరుకోవడానికే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గల్లంతైన వారి కోసం భద్రతా బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి. గాయపడిన వారిని అందుబాటులో ఉన్న వైద్య కేంద్రాలకు తరలిస్తున్నారు.

**భారత్ వైపు దూసుకొచ్చే ప్రవాహం**

భోటే కోశీ దిగువకు ప్రవహిస్తూ త్రిశూలీ నదిగా మారి, దేవఘాట్ వద్ద కాళీ గండకి నదిలో కలుస్తుంది. అక్కడి నుంచి నారాయణి పేరుతో ప్రవహించి భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత గండక్ నదిగా పిలుస్తారు. ఈ నది బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతాల మీదుగా చివరకు గంగలో కలుస్తుంది. దీంతో నేపాల్‌లో సంభవించిన వరద ప్రభావం దిగువ ప్రాంతాలపై పడే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని భారత్‌లోనూ అప్రమత్తత పెంచారు.

**బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌లో అప్రమత్తత**

నేపాల్ వరదల నేపథ్యంలో గండక్, నారాయణి నదుల్లో నీటిమట్టాల పెరుగుదలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. బిహార్‌లో ఆనకట్టలు, కరకట్టలపై నిరంతర నిఘా పెట్టాలని, రాత్రి వేళల్లోనూ గస్తీ నిర్వహించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు ఇచ్చి, అత్యవసర పరిస్థితుల్లో సహాయక బృందాలను రంగంలోకి దించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ ముఖ్యంగా మహారాజ్‌గంజ్, కుషీనగర్ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. నదుల్లో నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

**నేపాల్ ప్రధానికి మోడీ ఫోన్**

- **వరదలపై ఆరా తీసిన భారత ప్రధాని**
- **సహాయ సిబ్బందిని పంపుతామని హామీ**

న్యూఢిల్లీ,ఆగస్ట26 : భారత ప్రధాని నరేంద్ర మోదీ.. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. మెరుపు వరదల కారణంగా జనం ప్రాణాలు కోల్పోవటంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. వరద పరిస్థితులపై ఆరా తీశారు. అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో బుధవారం ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'ప్రధాన మంత్రి బాలేంద్ర షాతో మాట్లాడాను. నేపాల్‌లో సంభవించిన వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేశాను. ఈ కష్టసమయంలో నేపాల్‌లోని సోదర సోదరీమణులకు భారతదేశ ప్రజలు అండగా ఉంటారు. నేపాల్‌కు సాధ్యమైనంత వరకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది. సహాయక, రక్షణ చర్యలపై మా బృందాలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తున్నాయి' అని పేర్కొన్నారు. ఉద్ధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపు నుంచి వచ్చిన మెరుపు వరదల కారణంగా పలు ఊళ్లు, బ్రిడ్జ్‌లు, ప్రాజెక్ట్‌లు నీటిలో కొట్టుకుపోయాయి. వరద బీభత్సం కారణంగా బుధవారం ఉదయం రసువా జిల్లాలో 1000 మంది నీటిలో కొట్టుకుపోయారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది.

# రష్యాలో ఇంటెలిజెన్స్ చీఫ్ పర్యటన

- **సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్య పర్యటన**

**వాషింగ్టన్, ఆగస్ట్ 26:**

ఉక్రెయిన్`రష్యా మధ్య ఘర్షణలు తీవ్ర స్థాయిలో కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్యంగా దౌత్య పర్యటన చేపట్టారు. ఈ మేరకు అంతర్జాతీయ వి□డియా కథనాలు వెల్లడించాయి. నిన్న రష్యాలో అగ్రరాజ్య సైనిక విమానం ఒకటి ల్యాండ్ అవడం మిస్టరీగా మారిన సంగతి తెలిసిందే. ఆ విమానంలో వచ్చింది రాట్‌క్లిఫ్ అని తాజాగా బయటికొచ్చింది. రాట్‌క్లిఫ్ పర్యటనకు ముందు మాస్కోపై డ్రోన్లు, క్షిపణి దాడులు ఆపాలని ఉక్రెయిన్‌ను అమెరికా కోరింది. తమ సీనియర్ అధికారి ఒకరు రష్యాలో పర్యటించ నున్నారని గత సోమవారం అగ్రరాజ్యం నుంచి తమకు సమాచారం వచ్చిందని కీవ్ వెల్లడించింది. దాదాపు 8 గంటల పాటు సీఐఏ చీఫ్ మాస్కోలో ఉన్నట్లు విమానాల ట్రాకింగ్ డేటా తెలిపింది. అయితే, ఈ పర్యటనకు ఆయన సైనిక రవాణా విమానాన్ని ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా మిలిటరీ విమానం బోయింగ్ సి`17 గ్లోబ్‌మాస్టర్`3.. వ్నూకోవ్ విమానాశ్రయంలో దిగగానే దౌత్య నంబరు ప్లేట్లతో ఉన్న కాన్వాయ్ అక్కడకు చేరుకున్నట్లు పలు వి□డియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ పర్యటనలో రాట్‌క్లిఫ్ ఎవరిని కలిశారన్నది మాత్రం తెలియరాలేదు. దీనిపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందించారు. ఆ విమానం గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని, క్రెమ్లిన్‌లో ఈ వారం అమెరికా ప్రతినిధులతో సమావేశాలకు సంబంధించి ప్రణాళికలు కూడా లేవని పేర్కొన్నారు. అటు అమెరికా సీఏఐ కార్యాలయం ఈ కథనాలపై స్పందించలేదు. ఉక్రెయిన్`రష్యా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న వేళ సీఐఏ చీఫ్ మాస్కోకు రావడం చర్చనీయాంశమైంది. ఆయన ఎందుకొచ్చారన్నదానిపై అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇరాన్‌ను ఒంటరి చేయడమే లక్ష్యంగా అమెరికా 'ఆపరేషన్ ఎకనమిక్ అవుట్‌కాస్ట్'ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అంటే టెహ్రాన్‌తో వ్యాపారం సాగించే సంస్థలు, దేశాలను లక్ష్యంగా చేసుకుని పలు ఆంక్షలు విధించనుంది. ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామిగా ఉంది. మరోవైపు, నాటో సభ్య దేశంలో రష్యా దాడి చేసే అవకాశం ఉందని అమెరికా నిఘా సంస్థ ఇటీవల హెచ్చరించింది. నాటో దేశంపై మాస్కో సైబర్ దాడులు, కోవర్ట్ ఆపరేషన్‌లు లేదా చిన్న స్థాయి సైనిక దురాక్రమణ చేపట్టే ప్రమాదం ఉన్నట్లు తెలిపింది. దాని గురించి చర్చించేందుకు సీఐఏ చీఫ్ వచ్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. సీఐఏ అధిపతులు ఇలా రష్యాలో దౌత్య పర్యటనలు చేపట్టడం తొలిసారి కాదు. బైడెన్ హయాంలో 2021 నవంబరులో నాటి సీఐఏ చీఫ్ విలియం బర్న్స్ మాస్కోలో పర్యటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధానికి రష్యా సన్నాహాలు చేస్తోన్న సయమంలో ఆ పర్యటన చోటుచేసుకుంది. నాడు సీఐఏ డైరెక్టర్ నేరుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం జరిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయితే, అగ్రరాజ్యం మాటను పెడచెవిన పెట్టిన మాస్కో.. 2022 ఫిబ్రవరిలో కీవ్‌పై సైనిక చర్య ప్రారంభించిన సంగతి తెలిసిందే.

# అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

**కెనడా, ఆగస్ట్ 26:**

అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమవుతోంది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించింది. 27.6 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన.. 700లకు పైగా అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ దేశ పరిశ్రమల శాఖ మంత్రి ఫ్రాంకోయిస్`ఫిలిప్ షాంపేన్ ప్రకటించారు. 25 శాతం సుంకాలు ఉన్న వస్తువుల్లో గృహోపకరణాలు, జున్ను వంటి పాల ఉత్పత్తులు, చేపలు, సముద్రపు ఆహారం వంటివి ఉన్నాయి. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులతో పాటు ఫర్నిచర్, వ□స్త్రాలకు అత్యధికంగా 50 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులు, ఉత్పత్తులపై 15, 25 శాతం చొప్పున ప్రతిసుంకాలు విధించింది. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ తాజా ప్రకటన వెలువడింది. అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలతో పాటు, దేశీయ వ్యాపారాలు, కార్మికుల కోసం కెనడా 7.5 బిలియన్ కెనడియన్ డాలర్లతో సహాయ ప్యాకేజీని ప్రకటించింది. 'అమెరికా ప్రతిపాదించిన కొత్త నిబంధనలు కెనడా ప్రయోజనాలకు అనుకూలంగా లేవు. కెనడా నుంచి ఎక్కువ ఆశిస్తున్న అగ్రరాజ్యం.. ప్రతిఫలంగా మాకు చాలా తక్కువ వనరులను ఇస్తోంది. అందువల్లే మా కార్మికులు, వ్యాపారాలు, వ్యూహాత్మక రంగాలు.. జాతీయ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండేందుకు ఆ దేశంతో చర్చలు నిలివేశాం' అని కెనడా ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కెనడా దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటోందని మరోవైపు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ఆరోపించింది. తాజా సుంకాలతో ట్రంప్ దాని దోపిడీకి ముగింపు పలికారని తెలిపింది. వివక్షపూరితమైన ఆ దేశ వాణిజ్య పద్ధతులను ఇకపై తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది.

## ఇరాన్‌పై కొత్తగా దాడులు చేయబోం

- **విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడి**

**వాషింగ్టన్, ఆగస్ట్ 26:**

పశ్చిమాసియాలో అమెరికా`ఇరాన్ మధ్య పరస్పర దాడులు ప్రస్తుతానికి ఆగినా.. యుద్ధ మేఘాలు మాత్రం తొలగిపోలేదు. ఇరాన్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేసేలా ఆంక్షలు విధించిన అగ్రరాజ్యం తాజాగా కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతానికి ఇరాన్‌పై కొత్తగా దాడులు ఉండవని విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. మిత్రదేశాలకు ఈ విషయాన్ని తెలియజేసి నట్లు అంతర్జాతీయ వి□డియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇరాన్ వైపు నుంచి మళ్లీ దాడులు ప్రారంభమయితే అమెరికా సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అధికారులు వెల్లడించారు. దాడులు ఉండవని చెప్పినప్పటికీ.. ఇరాన్ ఓడరేవుల నుంచి నౌకల రాకపోకలను కట్టడిచేసేలా హర్మూజ్‌లో దిగ్బంధాన్ని అమెరికా కొనసాగిస్తోంది. మరోవైపు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచేలా కొత్త ఆంక్షలతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రో కెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల (జ□ం బజీనిఇబితీనీనిబ నీని ఎసజీని) లక్ష్యమని య□ఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్న సంగతి తెలిసిందే

# ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రేమ, దయ, కరుణ, సోదరభావమే

- మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌష్ ఆలం

**శెనార్తి మీడియా, కరీంనగర్:**

ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప మానవతా విలువలను బోధించారని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లో నిర్వహించిన మిలాద్–ఉన్–నబీ ర్యాలీలో వారు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ జీవితం, బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా పరస్పర సామరస్యం, సోదరభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. శాంతి, ఐక్యతను కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మిలాద్–ఉన్–నబీ పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని నింపాలని ఆకాంక్షించారు.



# ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సేవల నాణ్యతపై ఆరా
- మందుల నుంచి వైద్య సేవల వరకు.. వైద్యం అందే తీరుపై రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ డా.సత్య శారద
- రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..
- పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశాలు

**శెనార్తి మీడియా, రాయపర్తి/వరంగల్ :**



ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించే క్రమంలో వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పల్లె దవాఖానాలో చిన్నారులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. టీకాల పంపిణీ విధానం, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని మందుల నిల్వలను పరిశీలించి, ఔషధాల లభ్యత, వినియోగం, నిల్వ విధానంపై ఆరా తీశారు. గడువు ముగిసిన మందులు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, ఔషధాలను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం సురక్షితంగా భద్రపరచాలని సిబ్బందికి సూచించారు. ల్యాబొరేటరీని సందర్శించిన కలెక్టర్ అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, పరీక్షల నిర్వహణ, మందులు, ఇతర వైద్య సామగ్రి వివరాలను ల్యాబ్ ఇన్‌చార్జిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడిన ఆమె వైద్య సేవలు, సిబ్బంది స్పందన, మందుల లభ్యత, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం, అవసరమైన సేవలు సకాలంలో అందేలా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాశ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్, సంబంధిత గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పేరు తప్పనిసరిగా తనిఖీ చేసుకోండి

- ఆగస్టు 27న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గ్రామసభలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అంకిత్

**శెనార్తి మీడియా,భద్రాద్రి కొత్తగూడెం :**

జిల్లాలోని ఓటర్లందరూ ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల పోలింగ్ కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ముసాయిదా ఓటరు జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఓటరూ సంబంధిత సభకు హాజరై ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో నిర్ధారించుకోవాలని కోరారు. ఓటు హక్కును కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుత భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## విలేకరిపై కేసు నమోదు.. అరెస్ట్

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్ :**

వీడీసీ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తానని, పత్రికల్లో వ్యాసాలు రాస్తానని బెదిరించి రూ.20 వేలు వసూలు చేసిన ఆరోపణలపై తలమడుగు గ్రామానికి చెందిన మాజీ రిపోర్టర్ బట్టు నరేష్ (32)ను పోలీసులు అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. కుచ్లాపూర్‌కు చెందిన తోట శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు, 2025 డిసెంబర్‌లో నరేష్ వీడీసీ సభ్యులను రూ.40 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసి, బెదిరింపులకు పాల్పడగా వారు రూ.20 వేలు చెల్లించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం 2026 జనవరిలో వీడీసీ సభ్యులపై కేసు నమోదు కావడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా, ఇకపై కేసులు కాకుండా చూస్తానని నరేష్ చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై తలమడుగు పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నం.184/2026 కింద BNS సెక్షన్ 308(2), 420 ప్రకారం కేసు నమోదు చేసి ఎస్ఐ రాధిక దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిని నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, బాధితులు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సీఐ రహీం పాషా సూచించారు.

## మిలాద్ సందేశంతో యువతలో మానవత్వం పెంపొందాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్, :**



ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, కరుణ, దయ, సహనం, సోదరభావం, శాంతి సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతూ సమాజంలో శాంతి, మతసామరస్యం, సోదరభావం, మానవత్వాన్ని పెంపొందించాలని కోరారు. ఈ పవిత్ర పర్వదినం ప్రజలందరికీ ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు

## చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశం

- కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ ఆగస్టు26:**

ఓపెన్ SSC, ఇంటర్మీడియట్ ప్రవేశాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ SSC, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చదువు మధ్యలో మానేసిన 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థులు, యువతీ యువకులకు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా చదువును కొనసాగించేందుకు మంచి అవకాశం ఉందన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్హతలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రాజు, అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీమోహన్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు, మెదక్ జిల్లా TOSS కోఆర్డినేటర్ ఎ. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## విదేశీ విద్య అధ్యయనానికి హెచ్‌ఎం ఎంపిక



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** విదేశీ విద్యా విధానాల అధ్యయనం, ఎక్స్‌పోజర్ కార్యక్రమంలో భాగంగా జపాన్ పర్యటనకు శంకరపట్నం మండలం వంకాయగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కల్వకుంట్ల శ్రీలతరావు ఎంపికయ్యారు. 'చూడు–నేర్చుకో–తిరిగి ఆచరణలో పెట్టు' లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు ఆమె జపాన్‌లో పర్యటించనున్నారు. ఈ ఎంపికపై గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లోని విద్యా విధానాలు, బోధనా పద్ధతులను అధ్యయనం చేసి వాటిని పాఠశాలలో అమలు చేయాలని ఆకాంక్షించారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌జీఆర్‌ఈఏ జిల్లా శాఖ పిలుపునిచ్చింది. డీఏలు మంజూరు చేయకపోవడం, 2023 జూలై నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలు చేయకపోవడం, ఈహెచ్‌ఎస్ కార్డులు అందించకపోవడం, 2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన వారికి బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర టీజేఏసీ ఆధ్వర్యంలో 206 సంఘాలు సంయుక్తంగా మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జీ ఆర్‌ఈఏ జిల్లా, మండల శాఖల బాధ్యులు, సీనియర్ పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ పాషా, ప్రధాన కార్యదర్శి జాలి మహేందర్ రెడ్డి కోరారు.

## ఫ్లైఓవర్‌పై ఆటో బోల్తా:భార్యభర్తలకు గాయాలు



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** మండలంలోని తాడికల్ గ్రామం రాజీవ్ రహదారి నూతన బ్రిడ్జి ఫ్లైఓవర్‌పై బుధవారం ఆటో అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కరీంనగర్‌కు చెందిన బుక్య సునీత (37)కు తల, భుజానికి బలమైన గాయాలు కాగా, ఆమె భర్త బుక్య రాజ్‌కుమార్ (43) స్వల్పంగా గాయపడ్డారు. వరంగల్‌లో బంధువుల శుభకార్యానికి వెళ్లి సొంత ఆటోలో కరీంనగర్‌కు తిరిగి వస్తుండగా తాడికల్ ఫ్లైఓవర్ వద్ద ఆటో అదుపుతప్పినట్లు సమాచారం. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది ఈఎంటీ గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ మతి గోపికృష్ణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స అందించి కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## మద్యం మత్తులో గుంతలో పడి వ్యక్తి మృతి

**శెనార్తి మీడియా, శంకరపట్నం:** మండలంలోని అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన రావణవేణి శంకర్ (55) మద్యం మత్తులో రోడ్డు పక్కన గల నీటి గుంతలో పడి మృతి చెందినట్లు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 25న ఉదయం ఇంటి నుంచి వెళ్లిన శంకర్ మద్యం సేవించి ఇంటికి తిరిగి వస్తుండగా కేశవపట్నంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు రోడ్డు గుంతలో పడిపోయి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మల్బరీ సాగుతో ఎకరానికి రూ.2 లక్షల ఆదాయం

- పంట మార్పిడితో అధిక లాభాలు సాధించాలి:
- ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

**శెనార్తి మీడియా, డోర్నకల్/మహబూబాబాద్:**

మల్బరీ సాగుతో రైతులు ఎకరానికి ఏటా రూ.2 లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. కేంద్ర సిల్క్ బోర్డు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన 'మేరా రేషమ్–మేరా అభిమాన్ 2.0' కార్యక్రమంలో భాగంగా బుధవారం డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. సెరికల్చర్ శాఖ జాయింట్ డైరెక్టర్ జి.అనసూయ, మైసూర్ కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్త జె.శ్రీకాంత్ నాయక్ రైతు నందిగామ రామిరెడ్డి మల్బరీ తోటను పరిశీలించారు. వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా మల్బరీ సాగు చేపడితే ఏడాదికి 5 నుంచి 6 పంటలు పొందవచ్చని అధికారులు తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ రసాయనాల వినియోగంతో స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. ప్రతి గ్రామంలో క్లస్టర్ విధానంలో కనీసం 50 ఎకరాల్లో మల్బరీ సాగును విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ అధికారి కె.సురేష్, రైతులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాలే మత్తు రహిత సమాజానికి 'సంఘమిత్రలు'

- వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత



**శెనార్తి మీడియా, జనగామ(వరంగల్) :**

మాదకద్రవ్యాల నిర్మూలనలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత పిలుపునిచ్చారు. బుధవారం జనగామ కలెక్టరేట్‌లో నిర్వహించిన 'సంఘమిత్ర–మాదకద్రవ్యాల నిర్మూలన' అవగాహన సదస్సులో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. గ్రామాల్లో గంజాయి విక్రయం, రవాణా, వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే 112కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీపీ తెలిపారు. యువతను డ్రగ్స్ నుంచి కాపాడేందుకు ప్రతి మహిళ 'సంఘమిత్ర'గా పనిచేయాలని కోరారు. జిల్లాలోని సుమారు 1.25 లక్షల మహిళా సంఘాల సభ్యుల సహకారంతో ప్రతి ఇంటికీ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని తీసుకెళ్లి జనగామను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. అనంతరం అందరూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతిజ్ఞ చేశారు.




# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

## 1939 ఆగస్టు 27న విడుదలైన సినిమా

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాథ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నిం చడంతో అల్లర్లు చోటు చేసుకున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశిం చారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# అజరామరాలు.. ముకేష్ పాటలు

**నేడు హిందీ సినీ గాయకుడు ముకేష్ వర్ధంతి**



ముకేష్ చంద్ మాథుర్ అంటే ఎవరు అని అడిగితే, భారత దేశంలో దాదాపు దేశ ప్రజలు తెలియదనే అంటారు. హిందీ సినీ నేపథ్య గాయకుడు ముకేష్ పేరు తెలియని వారు దాదాపు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హిందీ సినీ గాయకునిగా సుపరిచితుడైన ముకేష్ పూర్తి పేరు ముకేష్ చంద్ మాథుర్ అంటే ఔనా అనే వారే తప్ప ఔను అనే వారు బహు అరుదుగా వుంటారు.

హిందే సినీ సంగీతానికి మరపురాని మధుర గీతాలను అందించిన విలక్షణ గాయకుడు ముఖేష్. అతి పిన్న వయసులోనే లోకం వదిలి వెళ్లినా, జీవిత చరమాంకం వరకు ముఖేష్ పాడుతూనే వున్నారు. భౌతికంగా దూరమైనా, ఆయన పాడిన పాటలు అజరామరాలై, సంగీత ప్రియుల నోళ్ళలో దశాబ్దాలుగా నానుతూనే ఉన్నాయి.

ముకేష్ (జూలై 22, 1923 – ఆగస్టు 27, 1976) 1950 నుండి 1970 ల మధ్యకాలంలో భారతీయ హిందీ సినిమా రంగం నేపథ్య ప్రముఖ గాయకుడు. ముకేష్, కొద్ది పాటలు పాడినా, నేటికినీ మరపురాని గాయకునిగా చిరస్మరణీయుడు. ఆయన పాటలు ఎన్నిసార్లు విన్నా, విసుగు రాకుండా ప్రతి సారీ ఆయన గాత్రంలో లీనం అవుతుండ డాన్ని బట్టి ముఖేష్ ప్రత్యేకత స్పష్టం అవుతున్నది.

జూలై 22, 1923న ఢిల్లీ నగరంలో జోరవర్ చాంద్ మాథుర్, చంద్రాణి దంపతులకు ఆరవ సంతానంగా జన్మించారు. తండ్రి ఇంజనీరుగా ఉద్యోగం చేసేవారు. ముఖేష్ అక్క సుందర్ ప్యారికి సంగీతం నేర్పేందుకు ఒక పండిట్ వారి ఇంటికి వచ్చేవారు. దూరంగా ఉన్న గదిలో కూర్చొని ముఖేష్ ఆ సంగీత పండితుడు తన అక్కకు సంగీతం ఎలా నేర్పిస్తున్నారో శ్రద్ధగా గమనిస్తూ తనలో తనే పాడుకుంటూ ఉండేవారు. అలా సంగీతం పట్ల ముఖేష్‌కు అభిమానం ఏర్పడింది. మెట్రిక్యులేషన్ పూర్తి కాగానే కాలేజి చదువుకు వెళ్లకుండా ప్రభుత్వ నిర్మాణ శాఖలో ఉద్యోగంలో చేశారు. వుద్యోగం చేస్తూనే తన సంగీతాభిరుచికి మెరుగులు దిద్దుకునే ప్రయత్నం చేశారు. హార్మోనియం వంటి కొన్ని వాద్య పరికరాలను ఎలా వాయించాలో శిక్షణ తీసుకున్నారు. ముకేష్ దూరపు బంధువు, సినీ నటుడు మోతిలాల్‌కు ముఖేష్ స్వరం కొత్తగా, వినూత్నంగా తోచింది. తండ్రి అనుమతితో ముఖేష్‌ను బొంబాయి తీసుకెళ్లి పండిట్ జగన్నాథ్ ప్రసాద్ వద్ద సంగీత పాఠాలు నేర్పించారు. ఆ సంగీత పండిట్ వద్దకు హిందీ సినిమా పరిశ్రమకు చెందిన వాళ్లు వచ్చిపోతూ వుండేవారు. దర్శకుడు వీరేంద్ర దేశాయ్ ముఖేష్‌ను చూసి 1941లో 'నిర్దోష్' అనే సినిమాలో హీరోగా పరిచయం చేశాడు. ముఖేష్ సరసన నళిని జయవంత్ హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమాలో ముఖేష్‌ది ఒక గాయకుడి పాత్ర. నీలకంఠ తివారి పాట రాయగా, అశోక్ ఘోష్ స్వరపరచిన 'దిల్ హి బుఝూ హువా హో తో ఫసి-యే-బహర్ క్యా' అనే పాటను ముఖేష్ తొలిసారి పాడారు. రెండవ సినిమా వి.సి. దేశాయ్ నిర్మించిన 'ఆదాబ్ అర్'లో కూడా నళిని జయవంత్ సరసనే హీరోగా ముఖేష్ నటించారు. తర్వాత రామ్ దర్యాని దర్శకత్వంలో వచ్చిన 'దుఃఖ్ సుఖ్' (1942) సినిమాలో హీరోగా సితారాదేవి సరసన నటించారు. ఖేమ్ చంద్ ప్రకాష్ సంగీత దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సితారాదేవితో కలిసి రెండు యుగళ గీతాలు పాడారు. 'అబ్ దేర్ న కర్ సాజన్ ఫూలోం సే జో మిల్నా హై, మేరీ అటరియా పే ఆజావో పరదేశి పంఛీ' అనే ఈ రెండు పాటలు పాపులర్ అయ్యాయి. రాజకపూర్‌తో సాన్నిహిత్యం పెరిగిన తర్వాత 'ఆహ్' సినిమాలో క్యారేజ్ డ్రైవర్‌గా ముఖేష్ ఒక అతిథి పాత్రలో కనిపించారు. తర్వాత ముఖేష్ నేపథ్య గాయకుడిగా స్థిరపడాలని నిర్ణయించుకొని ఆ దిశగా అడుగులు వేశారు. గాయక నటుడు కె.ఎల్.సైగల్‌కు ముఖేష్ వీరాభిమాని. నేపథ్య గాయకుడుగా పరిచయమైన తొలిరోజుల్లో సైగల్ పంథాను ముఖేష్ అనుకరించే ప్రయత్నం చేసేవారు. నిజానికి సైగల్ ముఖేష్ పాడిన 'దిల్ జల్తా హై' పాటను విని ఆ కొత్త గళాన్ని హిందీ చిత్రసీమకు దొరికిన ఆణిముత్యంగా శ్లాఘించారు. దిలీప్ కుమార్ మహమ్మద్ రఫీని నేపథ్య గాయకుడుగా ఇష్టపడితే, ముఖేష్ రాజ్‌కపూర్‌కు ఆస్థాన గాయకుడయ్యారు. తోటి గాయకుల గళాలతో పోలిస్తే ముకేష్ గొంతుక ప్రత్యేకంగా వుంటుంది. ఆ ప్రత్యేకత అభిమానుల్ని ఆకట్టుకుని మైమరపించే సమ్మోహన అస్త్రంగా మారింది.





నేపథ్య గాయకుడిగా శంకర్ జైకిషన్ సంగీత దర్శకత్వంలో ముఖేష్ 133 పాటలు పాడితే, కళ్యాన్ జీ ఆనంద్ జీ ఆధ్వర్యంలో 99 పాటలు పాడారు. ముఖేష్ గెలుచుకున్న నాలుగు ఫిలింఫేర్ బహుమతుల్లో మూడు సినిమాలకు శంకర్ జైకిషనే సంగీత దర్శకులు కావడం విశేషం. అవి 'సబ్ కుచ్ సీఖా హమ్ నే' (అనారి -రాజకపూర్), 'సబ్ సే బడా నాదాన్ వహీ హై' (పెహచాన్ -- మనోజ్ కుమార్), 'జై బోలో బేయిమాన్ కి' (బేయిమాన్- మనోజ్ కుమార్), 'కభీ కభీ మేరె దిల్ మే ఖయాల్ ఆతా హై' (కభీ కభీ – అమితాబ్ బచన్) పాటలు. 1974లో సలీల్ చౌదరి సంగీతం సమకూర్చిన 'రజనీగంధ' సినిమాలో ముఖేష్ పాడిన 'కహి బార్ యూ హి దేఖా హై' పాటకు జాతీయ బహుమతి లభించింది. ముఖేష్ మొత్తం మీద 1300 పాటలు పాడారు. ఒక నాటి మేటి క్రికెటర్లు భగవత్ సుబ్రహ్మణ్య (బి.ఎస్) చంద్రశేఖర్ , సునీల్ మనోహర్ గవాస్కర్, సయ్యద్ కిర్మాణి, గుండప్ప విశ్వనాథ్‌లకు ముఖేష్ పాటలంటే ఎంతో ఇష్టం. డ్రెస్సింగ్ రూమ్‌లో స్ఫూర్తి పొందాలని వాళ్లు ముఖేష్ పాటలు లో గొంతుకలలో హమ్ చేసేవారు.

అమెరికా పర్యటనలో వుండగా ముఖేష్‌కు గుండెనొప్పి వచ్చింది. డెట్రాయిట్ (మిచిగన్ రాష్ట్రం)లోని హోటల్ రూమ్‌లో ముఖేష్ తన 53వ (27 ఆగస్టు 1976) ఏట అసువులు బాశారు. "ముఖేష్ భయ్యాకు వచ్చిన మంచి పాటలు నాకు రాలేదు. ఆయన యెంత అదృష్టవంతుడో' అని కిషోర్ కుమార్ ఓ సందర్భంలో అన్నాడట. ముకేష్ అంటే రాజ్ కపూర్, రాజ్ కపూర్ అంటే ముకేష్ గా సాగింది వాళ్లిద్దరి అనుబంధం. అందుకే ముకేష్ మరణంతో, రాజకపూర్... 'నా గొంతు మూగవోయింది. నా ఆరో ప్రాణం గంగలో కలిసింది' అంటూ రోదించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# కృషితో రికార్డుల శిఖరాగ్రం : బ్రాడ్‌మన్ క్రికెట్ ప్రస్థానం

**కాలం కరిగినా కరగని కీర్తి**

**బ్యాటింగ్ డాన్ బ్రాడ్‌మన్**

**నేడు బ్రాడ్‌మన్ జయంతి**



క్రికెట్ సామ్రాజ్యంలో ఎందరో మహారథులు ఉదయించారు, తమ అసమాన ప్రతిభాపాటవాలతో సమకాలాన్ని శాసించారు, సరికొత్త రికార్డుల శిఖరాలను అధిరోహించారు. అయితే కేవలం మైదానానికే పరిమితం కాకుండా, క్రికెట్ గణాంకాలనే తన పరాక్రమానికి శాశ్వత శిలాశాసనాలుగా మలిచిన ఏకైక యుగపురుషుడు సర్ డోనాల్డ్ జార్జ్ బ్రాడ్‌మన్. 1908 ఆగస్టు 27న ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్‌లోని కూటముంద్రా అనే కుగ్రామంలో జన్మించి, 2001 ఫిబ్రవరి 25న అడిలైడ్‌లో 92 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచిన ఈ క్రీడా తపస్వి జీవితం ప్రపంచ క్రీడా వినీలాకాశంలో ఒక ధ్రువతార. తెలుగులో "కృషితో నాస్తి దుర్భిక్షం" అంటారు; బ్రాడ్‌మన్ బాల్య ప్రస్థానం ఈ సూక్తికి అక్షర సత్యం. ఆధునిక సౌకర్యాలు, శిక్షణా శిబిరాలు, సాంకేతిక హంగులు మృగ్యమైన ఆ రోజుల్లో ఒక చిన్న గోల్ఫ్ బంతిని నీళ్ల ట్యాంకు ఇటుకల గోడకు కొడుతూ, చేతిలోని స్టంప్‌తో తిరిగి కొట్టే నిరంతర సాధనతో తన కంటి-చేతి సమన్వయాన్ని అమోఘంగా తీర్చిదిద్దు కున్నాడు. పందొమ్మిదేళ్ల ప్రాయంలోనే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసి సెంచరీతో శుభారంభం పలికిన ఈ విస్మయ కిశోరం, 1928 నవంబర్ 30న ఇంగ్లాండ్‌పై అంతర్జాతీయ టెస్టు వేదికపై అడుగు పెట్టాడు.

బ్రాడ్‌మన్ కేవలం బంతిని బలంగా బాదే బ్యాటర్ కాదు; అద్భుతమైన పాదచలనం, బంతి దిశను ముందే పసిగట్టే అతీంద్రియ దృష్టి, ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరని ఏకాగ్రత ఆయన అసలు సిసలైన ఆయుధాలు. 1930 నాటి ఇంగ్లాండ్ పర్యటనలో ఆయన ప్రదర్శించిన విశ్వరూపం క్రికెట్ చరిత్రలోనే అపూర్వం. ఆ ఒక్క సిరీస్‌లోనే 139.14 సగటుతో 974 పరుగులు సాధించడమే కాక, లీడ్స్ మైదానంలో ఒకే రోజు 309 పరుగులు చేసి, మొత్తం 334 పరుగులతో నాటి అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును నెలకొల్పాడు. బ్రాడ్‌మన్ పరుగుల ప్రవాహాన్ని సాధారణ పద్ధతుల్లో ఆపలేమని గ్రహించిన ఇంగ్లాండ్ సారథి డగ్లస్ జార్డిన్ 1932-33 యాషెస్ సిరీస్‌లో కుట్రపూరితమైన 'బాడీలైన్' వ్యూహానికి తెరలేపాడు. బ్యాటర్ ప్రాణాలను, శరీరాన్ని లక్ష్యంగా చేసుకుని హెరాల్డ్ లార్‌వుడ్ వంటి ఫాస్ట్ బౌలర్లతో భయంకరమైన బౌన్సర్లను సంధించినప్పటికీ, ఆ ప్రాణాంతక దాడిని సైతం ధైర్యంగా ఎదుర్కొని 56.57 సగటును నిలబెట్టుకున్న బ్రాడ్‌మన్ పరాక్రమం ఆయన అసమాన ధీరత్వానికి తార్కాణం. తదనంతరం 1934లో మళ్లీ లీడ్స్‌లోనే 304 పరుగులు చేసి రెండు ట్రిపుల్ సెంచరీలు బాదిన అరుదైన యోధుడిగా చరిత్రకెక్కాడు.

రెండో ప్రపంచ యుద్ధ విలయం కారణంగా అత్యున్నత ఫామ్‌లో ఉన్న తన కెరీర్‌లోని విలువైన ఆరేళ్ల కాలాన్ని కోల్పోయినప్పటికీ, యుద్ధానంతరం తిరిగి బ్యాట్ పట్టినప్పుడు ఆయన పరుగుల దాహం ఏమాత్రం తగ్గలేదు. 1948లో తన నాయకత్వంలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా జట్టు 'ది ఇన్విన్సిబుల్స్'గా అవతరించింది. అయితే, అదే పర్యటనలో ఓవల్ మైదానంలో జరిగిన చివరి టెస్టు ఇన్నింగ్స్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత భావోద్వేగభరితమైన మానవీయ ఘట్టంగా నిలిచింది. తన టెస్టు కెరీర్ బ్యాటింగ్ సగటును పరిపూర్ణమైన 100 మార్కుకు చేర్చడానికి చివరి మ్యాచ్‌లో కేవలం 4 పరుగులు అవసరమైన తరుణంలో, ఎరిక్ హోలీస్ వేసిన గూగ్లీకి డకౌట్‌గా వెనుదిరిగి 99.94 వద్దే ఆగిపోయాడు. ఆ నాలుగు పరుగుల కొరత ఒక మానవీయ విషాద సౌందర్యమై, దేవతల వంటి ప్రతిభకు కూడా ఒక సున్నితమైన సరిహద్దు ఉంటుందని చాటింది.

గణాంకాల పరంగా చూస్తే కేవలం 52 టెస్టుల్లో 80 ఇన్నింగ్స్‌లలో 6,996 పరుగులు, 29 శతకాలు (అందులో 12 ద్విశతకాలు, 2 త్రిశతకాలు), 13 అర్ధశతకాలు నమోదు చేసి దాదాపు ప్రతి మూడు ఇన్నింగ్స్‌లకొక సెంచరీ కొట్టిన అద్భుతం బ్రాడ్‌మన్ సొంతం. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 234 మ్యాచ్‌ల్లో 95.14 సగటుతో 117 సెంచరీలు, 28,067 పరుగులు సాధించి, క్వీన్స్‌లాండ్‌పై అజేయంగా 452 పరుగులు బాదిన ఆయన రికార్డులు కనీవినీ ఎరుగనివి. హెల్మెట్లు, మోచేతి గార్డులు, ఆధునిక పిచ్ కవరింగ్‌లు, అత్యాధునిక వీడియో విశ్లేషణలు లేని ఆ కాలంలో ఈ ఘనత సాధించడం ఆయనను మానవాతీత స్థాయికి చేర్చింది. 1949లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు 'నైట్‌హుడ్' (సర్) బిరుదునిచ్చి సత్కరించగా, 2000లో విజ్డెన్ శతాబ్దపు అగ్రగణ్యుడిగా ఎంపిక చేసింది. వేమన చెప్పినట్లుగా తన జన్మను ఉత్కృష్టంగా మలచుకుని, "కాలం కరిగినా కీర్తి కరగదు" అనే లోకోక్తికి సజీవ రూపమై నిలిచిన సర్ డోనాల్డ్ బ్రాడ్‌మన్, క్రికెట్ బంతి తిరిగినంత కాలం ప్రపంచ క్రీడా జగత్తులో అజరామర అధ్యాయంగా చిరంజీవిగా వెలుగొందుతూనే ఉంటాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# గెలుపు ముంగిట భారత్!

- తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 290
- ఫాలో ఆన్ ఆడుతున్న శ్రీలంక
- 16 పరుగుల ఆధిక్యంలో శ్రీలంక
- సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్



శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది. అయితే వర్షం ముప్పు పొంచి ఉ ండటం టీమిండియాను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షం కరుణిస్తే విజయం భారత్ సొంతమవ్వనుంది. అంతకుముందు 265/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 89.4 ఓవర్లలో 290 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ సోనాల్ దినుషా(162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 103) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక చివరి రెండు వికెట్లను అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ దక్కించుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ(3/52), మానవ్ సుతార్(3/85) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోర్‌కు శ్రీలంక 25 పరుగులు మాత్రమే జోడించింది. ఈ టెస్ట్ విజయంపై ఫోకస్ పెట్టిన భారత్ వ్యూహాత్మకంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించకుండా శ్రీలంకను ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే శ్రీలంకకు సిరాజ్ గట్టి షాకిచ్చాడు. లాహిరు ఉడానా(3)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పసిందు సూర్యబండార, కామిల్ మిశ్రా ఆచితూచి ఆడారు. 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జడేజా విడదీసాడు. కామిల్ మిశ్రా(32)ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి కామిందు మెండిస్ రాగా.. శ్రీలంక 83/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. సెకండ్ సెషన్‌లో శ్రీలంక ఆధిపత్యం చెలాయించింది. సూర్య బండార, కామిందు మెండిస్ ఆచితూచి ఆడారు. ఈ ఇద్దరూ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తూ..భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. పసిందు సూర్యబండార 78 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. కామిందు మెండిస్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 115 పరుగుల భారీ భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. శుభ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్‌తో కామిందు మెండీస్‌ను పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో ప్రసిధ్ కృష్ణ మ్యాచ్‌ను భారత్‌వైపు తిప్పాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వా క్రీజులోకి రాగా.. శ్రీలంక 199/3 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బౌలర్లు నిప్పులు చెరిగారు. ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా(23)తో పాటు సెంచరీ దిశగా సాగిన పసిందు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92)ను మానవ్ సుతార్ వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లాను సరాన్ష్ జైన్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. సోనాల్ దినుషా, కేశర నువాంత మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.



## చెస్ విన్నర్స్ నిదీష్, యశ్వి

**హైదరాబాద్ :** తెలంగాణ అండర్-17 చెస్ చాంపియన్‌షిప్‌లో మాస్టర్ నిదీష్ శ్యామల్, యశ్వి జైన్ విజేతలుగా నిలిచారు. బాచుపల్లిలోని వికాస్ ది కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన ఈ టోర్నీలో భాగంగా బాయ్స్ కేటగిరీలో 174 మంది, గర్ల్స్ విభాగంలో 48 మంది తలపడ్డారు. బాయ్స్ నుంచి నిదీశ్ 6 పాయింట్లతో చాంపియన్‌షిప్‌ను గెలుచుకోగా గర్ల్స్ విభాగంలో యశ్వి (5 పాయింట్లతో) విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో గెలిచిన ప్లేయర్లు జమ్మూకశ్మీర్‌లో జరుగబోయే జాతీయ అండర్-17 చెస్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణకు ప్రాతినిథ్యం వహించనున్నారు.



# ఆసియా గేమ్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల

## సెప్టెంబర్ 18న టీమ్ఇండియా మహిళలు మొదటి మ్యాచ్



2026 ఆసియా గేమ్స్? నుంచి అదిరే అప్డేట్ వచ్చింది. జపాన్ వేదికగా జరగనున్న ఈ గేమ్స్?లో క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్? విడుదలైంది. ముందుగా మహిళల జట్ల మధ్య పోటీలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత పురుషుల కాంపిటీషన్ ఉండనుంది. ఈ మ్యాచ్?లన్నింటినీ జపాన్?లోని కొరోగి అథ్లెటిక్ పార్క్?లో నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్ పోటీల్లో భారత్, శ్రీలంక, జపాన్, మలేసియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, థాయ్?లాండ్? జట్లు పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్?లు సెప్టెంబర్ 17న షురూ కానుండగా, టీమ్ఇండియా మహిళలు తమ మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 18న ఆడనుంది. ఈ మ్యాచ్ జపాన్‌తో జరగనుంది.ఆ తర్వాత 20, 22 తేదీల్లోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్?లు నిర్వహించనున్నారు. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 22న జరుగుతుంది, అలాగే కాంస్య పతక పోరు కూడా అదే రోజు ఉంటుంది. ఈ పోటీల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. గత సీజన్?లో గోల్డ్ మెడల్ సాధించిన టీమ్ఇండియా మరోసారి అదే ప్రదర్శనను రిపీట్ చేయాలని ఆశిస్తోంది. పురుషుల క్రికెట్ పోటీల్లో భారత్?తోపాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు టోర్నమెంట్‌లో నేరుగా అర్హత సాధించాయి. ఈ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడుతాయి. మరోవైపు, ఆఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్ టీమ్స్?ను 'గ్రూప్ -సీ'లో ఉంచారు. హాంకాంగ్, చైనా, మలేసియా, ఒమన్ జట్లను 'గ్రూప్ దీ'లో చేర్చారు. ఈ గ్రూపులలో విజేతలుగా నిలిచిన జట్లు, క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న జట్లతో తలపడతాయి. గ్రూప్ స్టేజ్?లో ఓడిపోయిన జట్లు పోటీ నుంచి నిష్క్రమిస్తాయి. ఇక పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న ప్రారంభమవుతాయి. ముందుగా గ్రూప్ ఏ, గ్రూప్ బీలోని జట్లు పోటీపడతాయి. ఆ తర్వాత భారత 28న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే అది క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కాబట్టి ప్రత్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. అయితే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఈ పోటీలో ఆడనుంది. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.



# జైస్వాల్‌నే కాదు వైభవ్‌ని కూడా శిక్షించాల్సిందే..

## టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

కొలంబోలో జరుగుతున్న 2వ టెస్ట్ తొలి రోజు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్, అసిత ఫెర్నాండో మధ్య జరిగిన వాగ్వాదం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్ 17వ ఓవర్లో ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత జైస్వాల్ అతడి వైపు వెళ్లగా ఇద్దరి మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఫెర్నాండో తన తలను జైస్వాల్ వైపు కదిలించాడు. జైస్వాల్ కూడా ముందుకు వంగడంతో ఇద్దరి తలలు తాకాయి. ఘటనపై ఐసీసీ చర్యలు తీసుకుని ఇద్దరికీ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఒక్కొక్కరికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మంజ్రేకర్ మాత్రం ఈ శిక్ష సరిపోదని అభిప్రాయపడ్డారు. మైదానంలో శారీరకంగా తాకడం వంటి ఘటనలకు కఠినమైన చర్యలు అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన గత ఘటనను మంజ్రేకర్ ప్రస్తావించారు. ఈ ఏడాది జరిగిన ఏ జట్ల ట్రై-సిరీస్‌లో భారత్ ఏ తరపున ఆడిన వైభవ్.. శ్రీలంక ఏ ఆటగాళ్లతో ఘర్షణకు దిగిన ఘటనను ఆయన గుర్తుచేశారు. ఐసీసీ, బీసీసీఐ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంజ్రేకర్ కోరారు. యువ ఆటగాళ్లకు ఇటువంటి ప్రవర్తనను ఉపేక్షించడం సరైన సందేశం కాదని ఆయన పేర్కొన్నారు. ఎక్స్‌లో మంజ్రేకర్ స్పందిస్తూ ఐసీసీ, బీసీసీఐని ఉద్దేశించి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "వైభవ్ ఫర్ ఇండియా ఏ ఇటీవల.. ఇప్పుడు జైస్వాల్.. ఇలాంటి ప్రవర్తన నుంచి తప్పించుకునేలా చేస్తే, అదే ప్రవర్తనను మళ్లీ చేయడానికి వారికి అలవాటు పడేలా చేసినట్టే" అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు క్రీడకు మంచిది కాదని, ఆటగాళ్ల భవిష్యత్తుపైనా ప్రభావం చూపొచ్చని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. శారీరక ఘర్షణలు జరిగినప్పుడు కఠినమైన శిక్షలు ఉండాలని ఆయన సూచించాడు. రెండో రోజు ఆట ప్రారంభానికి ముందు జైస్వాల్ తన చర్యను సమర్థించుకున్నాడు. "అతను ఏం అన్నాడో మీకు తెలియకపోతే తీర్పు ఇవ్వొద్దు. ఎవరైనా హద్దు దాటితే వారికి తెలియజేయాలి. ఇది భారత్.. మేం పోరాడతాం, సమాధానం ఇస్తాం" అని చెప్పుకొచ్చాడు. జైస్వాల్, ఫెర్నాండోలకు జరిమానాతో పాటు డీమెరిట్ పాయింట్లు పడినా, మంజ్రేకర్ మాత్రం మరింత కఠిన చర్యల అవసరాన్ని ముందుకు తెచ్చారు. వైభవ్ సూర్యవంశీ ఘటనను కలిపి చూస్తే, యువ ఆటగాళ్ల ప్రవర్తనపై క్రికెట్ బోర్డులు ఎలాంటి సందేశం ఇవ్వాలన్న ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది.





# 44 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టిన సోనాల్ దినుషా

**కొలంబో, ఆగస్టు 26 :** శ్రీలంక యువ బ్యాటర్ సోనాల్ దినుషా భారత జట్టుపై అద్భుత ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించాడు. కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగులతో సెంచరీ సాధించిన ఆయన, టీమిండియాపై తన కెరీర్‌లోని తొలి రెండు టెస్టుల్లోనూ శతకాలు బాదిన రెండో శ్రీలంక ఆటగాడిగా 44 ఏళ్ల నాటి రికార్డును సమం చేశాడు. అంతకుముందు 1982లో శ్రీలంక దిగ్గజ ఆటగాడు దులీప్ మెండిస్ మాత్రమే ఈ ఘనత సాధించాడు. అలాగే ప్రపంచ క్రికెట్‌లో భారత్‌పై తొలి రెండు టెస్టుల్లో సెంచరీలు చేసిన 8వ బ్యాటర్‌గా దినుషా నిలిచాడు. ఈ సిరీస్‌లో దినుషా బ్యాటింగ్ శైలి భారత బౌలర్లకు పెద్ద సవాలుగా మారింది. గాలే టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 100 పరుగులు, తర్వాతి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేసిన ఆయన, ఇప్పుడు కొలంబో టెస్టులోనూ 162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 103 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. 2026 సంవత్సరంలో టెస్టుల్లో అత్యుత్తమ నిలకడ ప్రదర్శించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. అయినప్పటికీ, భారత్ తొలి ఇన్నింగ్స్ 503/9 (డిక్లేర్డ్) పరుగులకు సమాధానంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులకే ఆలౌట్ కావడంతో టీమిండియా ఫాలోఆన్ విధించింది.




# ఇరుముడి నిలిపివేతపై ప్రేక్షకుల ఆందోళన

నారాయణపేట జిల్లా మక్తల్‌లో స్థానిక వెంకటరమణ థియేటర్ వద్ద బుధవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతో ఆసక్తిగా తిలకించాలనుకున్న రవితేజ 'ఇరుముడి' చిత్రాన్ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకస్మాత్తుగా నిలిపివేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ థియేటర్ గేటు ఎదురుగా బైఠాయించి పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా ఈ సినిమా కోసం జనం భారీగా పోటెత్తుతున్నారు. తమ సొంత పనులను సైతం పక్కన పెట్టి థియేటర్‌కు చేరుకుంటున్నప్పటికీ, టికెట్లు దొరక్క నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రేక్షకులు వాపోయారు. కనీసం నేడైనా సినిమా చూసే అవకాశం ఉంటుందని ఆశతో వస్తే, ప్రదర్శన రద్దు చేశారన్న వార్త వారిని నిరుత్సాహానికి గురిచేసింది. అవసరమైతే నేలపై కూర్చుని లేదా నిలబడి అయినా సినిమా చూస్తామని, ఎంతటి రద్దీనైనా భరిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# మరో మాఫియా డాన్ కథ యశ్ 'టాక్సిక్' మూవీ

'కేజీఎఫ్' ఫ్రాంచైజీ తర్వాత ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన అంచనాలతో బుధవారం విడుదలైన యశ్ కొత్త చిత్రం 'టాక్సిక్'. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన గంగా (నయనతార), రాయ్ (యశ్) అక్కాతమ్ముళ్లు. తమ్ముడిని ప్రాణంగా చూసుకునే గంగ, తన తమ్ముడిని గోవా నేరసామ్రాజ్యానికి అధిపతిగా చూడాలనుకుంటుంది. అందుకోసం స్థానిక మాఫియా డాన్‌తో చేతులు కలపగా, రాయ్ ఆ గ్యాంగ్‌లోనే కీలక వ్యక్తిగా ఎదుగుతాడు. అయితే, మాఫియా డాన్ కూతురు రెబెక్కా (తారా సుతారియా), మరోవైపు సర్కస్‌లో పనిచేసే నాడియా (కియారా అద్వానీ)ల రాకతో రాయ్ జీవితంలో అనూహ్య మలుపులు తిరుగుతాయి. నాడియా గర్భవతి కావడం, పరిస్థితుల ప్రభావంతో ఆ మాఫియా డాన్ రాయ్ చేతిలో హత్యకు గురికావడం కథను వేగవంతం చేస్తుంది. శత్రువుల కుట్రల వల్ల నాడియా చేతిలోనే అక్క గంగ దారుణంగా హత్యకు గురవడంతో... రాయ్ తన ప్రియురాలిని క్షమించాడా? అక్క కోరిక ప్రకారం గోవా డోన్‌గా ఎలా మారాడు అనేదే మిగతా కథ. 'కేజీఎఫ్'లో అమ్మ సెంటిమెంట్ ఎలాగో, ఇందులో 'అక్క సెంటిమెంట్' ప్రధాన బలమని చెప్పవచ్చు. ప్రథమార్థం కాస్త సాధారణ మాఫియా డ్రామాగా సాగినా, ద్వితీయార్థంలో వచ్చే మానసిక సంఘర్షణ, మలుపులు ఆడియన్స్‌కు కొత్త అనుభూతినిస్తాయి.



అయితే, కథ కంటే కూడా దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ యాక్షన్, వైలెంట్ ఎలిమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. నరకాలు, రక్తపాతం, ఇంటిమేట్ సీన్లు ఎక్కువగా ఉండటంతో ఇది కుటుంబ ప్రేక్షకులకు అంతగా సరిపడదు. యశ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంలో రఫ్ అండ్ టఫ్ లుక్‌లో మెప్పించగా, నయనతార అక్కగా తన యాక్షన్ సీక్వెన్సులతో ఆకట్టుకుంది. కియారా భావోద్వేగ పాత్రలో ఒదిగిపోగా, తారా సుతారియా, రుక్మిణీ వసంత్ పాత్రలు గ్లామర్‌కే పరిమితమయ్యాయి. సాంకేతికంగా 'టాక్సిక్' టాప్ నోచ్‌లో ఉంది. రవి బస్రూర్ నేపథ్య సంగీతం, ఛాయాగ్రహణం సినిమాను వేరే లెవల్‌కి తీసుకెళ్లాయి. నిర్మాతలు పెట్టిన ప్రతి పైసా తెరపై కనిపిస్తుంది. కథనం కాస్త సంక్లిష్టంగా ఉండటం, మాస్ ఎలిమెంట్స్ మితిమీరడం మినహా.. యాక్షన్ ప్రేమికులకు, యశ్ అభిమానులకు ఈ చిత్రం విజువల్ ఫీస్ట్‌లా నిలుస్తుంది.

# బికినీతో రక్షాబంధన్ యాడ్

విమర్శల వెల్లువతో సోషల్ మీడియా నుంచి తొలగింపు

ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'గీవా' ఇటీవల విడుదల చేసిన రక్షాబంధన్ ప్రకటన సోషల్ మీడియాలో తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటి కృతిసనన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే, పలువురు నెటిజన్లు మరియు కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. హిందూ సంప్రదాయాలను, పవిత్రమైన రక్షాబంధన్ పండుగను తప్పుగా చిత్రీకరించేలా ఈ ప్రకటన ఉందంటూ వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పండుగ పవిత్రతకు భంగం కలిగించేలా యాడ్ కంటెంట్ ఉందంటూ బ్రాండ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో వ్యతిరేకత పెరగడంతో అప్రమత్తమైన 'గీవా' యాజమాన్యం తక్షణమే స్పందించింది. వివాదాస్పదమైన ఆ ప్రకటనను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, మీడియా మాధ్యమాల నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ వివాదంపై వివరణ ఇస్తూ జీవా సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగలపై మాకు అత్యంత గౌరవం ఉంది. ఎప్పుడూ కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగలను ఆనందంగా జరుపుకోవడాన్ని నమ్మే మా బ్రాండ్, ఈసారి ఆ ఆనందాన్ని పెంపుడు జంతువులకు కూడా విస్తరించాలనే మంచి ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ను రూపొందిం చాము. అయితే, మా తాజా ప్రకటన సమాజంలోని కొన్ని వర్గాల మనోభావాలను అనుకోకుండా గాయపరిచినట్లయితే, అది మా ఉద్దేశం కానే కాదు. అందరి మనోభావాలను, నమ్మకాలను గౌరవిస్తూ ఆ ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నాము అని సంస్థ స్పష్టం చేసింది.




# సుహాస్ విలన్‌గా సముద్ర నేపథ్య కథ

కోలీవుడ్ నటుడు సూరి హీరోగా, టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ విలన్ పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియన్ చిత్రం 'మండాడి'. సముద్రం నేపథ్యంలో రాబోతున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను 'సెల్ఫీ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి కథ అందించి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. తమిళనాడులోని తీర ప్రాంతాలకు చెందిన సాంప్రదాయ బోట్ రేస్ పోటీల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సముద్రం నేపథ్యంలో సాగే హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఇది రూపొందుతోంది. ఇందులో సూరి సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, తెలుగు నటుడు సుహాస్‌తో పాటు ప్రముఖ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చాలా ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఈ సినిమా కోసం హీరో సూరితో పాటు నటుడు సుహాస్ ఎలాంటి బాడీ డబుల్స్ లేకుండా సముద్రంలో రిస్కీ యాక్షన్ సన్నివేశాలు, బోట్ రేస్ సీక్వెన్స్‌లలో చాలా కష్టపడి నటించినట్లు తెలుస్తుంది.







# ది వీవాన్ టీజర్ విడుదల

బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది వీవాన్'. దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్ కథను అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు బాలాజీ మోషన్ పిక్చర్స్ ది వైరల్ ఫీవర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. సూర్యాస్తమయం తర్వాత ఎక్కడికి వెళ్లడం నిషిద్ధమో.. కథ అక్కడి నుంచే మొదలవుతుందనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఎవరైతే రాత్రి సమయంలో ఆ అడవిలోకి వెళ్తారో వారు తిరిగి రారనే ఒక దట్టమైన చీకటి శక్తి, రహస్యాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో సిద్దార్థ్ మల్హోత్రా ఇప్పటివరకు చూడని సరికొత్త యాక్షన్ అవతార్‌లో కనిపించగా, ఆయనకు ఆ అడవికి మధ్య ఏదో గూఢమైన సంబంధం ఉందని తమన్నా పాత్ర చెబుతుంది. టీజర్ చివర్లో వచ్చే విజువల్స్ దైవిక శక్తులు మరియు పురాణాల నేపథ్యాన్ని గుర్తుచేసేలా ఉన్నాయి. ఈ చిత్రంలో సిద్దార్థ్, తమన్నాలతో పాటు సునీల్ గ్రోవర్, మనీష్ పాల్, శ్వేతా తివారీ మరియు అనూప్ సోని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రోమాంచకం ట్రైలర్ విడుదల

టాలీవుడ్ అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో, 'మేమ్ ఫేమస్' చిత్రం ద్వారా యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'రోమాంచకం' . భద్రకాళి పిక్చర్స్ మరియు ప్రణయ్ రెడ్డి వంగా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ ప్రభాస్ సరసన అనంతిక సానిల్‌కుమార్ కథానాయకిగా నటిస్తుండగా, వాసుకి వైభవ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 3న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతుండగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కేవలం సాధారణ ప్రేమకథా చిత్రంగా కాకుండా, నేటి ఆధునిక కాలంలోని డేటింగ్ యాప్స్, రిలేషన్‌షిప్స్ మరియు ఊహించని మలుపులతో కూడిన యూత్ ఫుల్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. ట్రైలర్‌లో సుమంత్ ప్రభాస్ తనదైన తెలంగాణ నేటివిటీ యాసతో పాటు, తన మార్క్ కామెడీ అండ్ ఎనర్జిటిక్ నటనతో మరోసారి యువతను ఆకట్టుకునేలా కనిపించారు. మొదట ఎంతో సరదాగా, క్యూట్‌గా సాగే ఈ లవ్ స్టోరీ ఆ తర్వాత ఇంటెన్స్ ఎమోషన్స్, ఊహించని గొడవలు మరియు ఉత్కంఠభరితమైన మలుపులతో ఎలా సాగిందనే అంశాలను ట్రైలర్‌లో ఎంతో ఆసక్తికరంగా చూపించారు. సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రానికి ప్రెజెంట్‌గా వ్యవహరిస్తుండటంతో, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




Printed, Published and Owned by V SAMPATH, and Printed at Sharada Printers, H.No 1-6-6, Shastri Road, Karimnagar, Dist: Karimnagar -505001,Telangana State, and Published from 8-5-137, Gayathri Nagar, Karimnagar (Karimnagar District) 505001,Telangana State. Editor: V SAMPATH. RNI NO : TELTEL/2023/89146 Email: shenarthimedia@gmail.com. Phone No: 9391343644